

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | శుక్రవారం 03 డిసెంబరు 2021 | సంపుటి : 03 | సంచిక : 101 | పేజీలు : 4 | వెల : రూ


## తరముకొస్తున్న 'జవాద్' ముప్పు



న్యూఢిల్లీ : జవాద్ తుఫాను తరముకొస్తున్నది. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్‌కు ముప్పు పొంచి ఉన్నది. శనివారం తెల్లవారు జామున ఈ తుఫాను ఏపీ, ఒడిశా మధ్య తీరాన్ని తాకే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ క్రమంలో శుక్రవారం ఒడిశాలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ మేరకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. భారీ వర్షాలు కురువనున్న నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప ఎట్టి పరిస్థితుల్లో బయటకు రావొద్దని సూచించింది. జవాద్ తుఫాను ముప్పు దృష్ట్యా.. దేశంలో తుఫాను పరిస్థితులపై ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. తుఫాను నేపథ్యంలో అధికారులు పశ్చిమ బెంగాల్‌లో ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను మోహరించారు. అలాగే మరో ఎనిమిది బృందాలను రాత్రి వరకు తరలించనున్నారు. తుఫాను తీరం దాటే సమయంలో ఒడిశాలోని గజపతి, గంజాం, పూరి, జగత్‌సింగ్‌పూర్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.

ఈ మేరకు రెడ్ అలర్ట్ ప్రకటించింది. శనివారం కేంద్రపారా, కటక్, ఖుర్దా, నయాఘర్, కందమాల్, రాయగడ, కోరాపుట్ జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. అండమాన్ నికోబార్ తీరం వద్ద ఏర్పడిన అల్పపీడనం కొద్ది గంటల్లో తుఫానుగా మారనున్నది. పశ్చిమ వాయువ్య దిశగా పయనించి డిసెంబర్ 3న ఆగ్నేయ, బంగాళాఖాతాన్ని ఆనుకుని ఉన్న మధ్య భాగాన్ని చేరుకునే అవకాశం ఉంది. 4న ఉదయం ఉత్తర ఆంధ్రప్రదేశ్ -ఒడిశా తీరాన్ని తాకే అవకాశం ఉంది. ఈ సమయంలో ఒడిశా తీర ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ, అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.


## ఉత్తరాంధ్రకు తుపాను గండం.. సీఎం జగన్ సమీక్ష



అమరావతి: ఉత్తరాంధ్రకు 'జావద్' తుపాన్ ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ఆయా జిల్లాల కలెక్టర్లు, సీఎంఓ అధికారులతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో గురువారం జరిగిన ఈ సమీక్షలో.. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ అధికారులను దేశించారు. అవసరమైన చోట్ల సహాయ శిబిరాలు తెరిచేందుకు అన్ని రకాలుగా ఏర్పాట్లు చేసుకోవాలని నిర్దేశించారు. లోతట్టు, ముంపు ప్రాంతాలు ఉంటే అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తుపాన్ వల్ల ఉత్పన్నమయ్యే పరిస్థితుల వల్ల ఏ ఒక్కరూ ఇబ్బంది పడకుండా చూడాలని సీఎం ఆదేశించారు. మరోవైపు ఉత్తరాంధ్రలో తుపాన్ సహాయ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించే బాధ్యతను ముగ్గురు సీనియర్ అధికారులకు అప్పగించారు. శ్రీకాకుళం జిల్లాకు హెచ్.అరుణ్‌కుమార్, విజయనగరం జిల్లాకు కాంతిలాల్‌దండే, విశాఖ జిల్లాలకు శ్యామలరావును నియమించారు. వారు వెంటనే ఆయా జిల్లాలకు చేరుకుని తుపాన్ సహాయ కార్యక్రమాల సమన్వయ, పర్యవేక్షక బాధ్యతలు స్వీకరించాలని సీఎం జగన్ ఆదేశించారు. కాగా దక్షిణ థాయ్‌లాండ్ పరిసరాల్లో అల్పపీడనం ఏర్పడింది. ఇది అండమాన్ సముద్రం పరిసరాల్లోకి ప్రవేశించి, ఆ తరువాత పశ్చిమ వాయవ్యంగా పయనించి గురువారానికి వాయుగుండంగా మారి ఆగ్నేయ, తూర్పు మధ్య బంగాళాఖాతంలోకి ప్రవేశిస్తుంది. ఆ తరువాత 24గంటల్లో(శుక్రవారం) వాయవ్యంగా పయనించి తుఫాన్‌గా మారనుంది. తుఫాను శనివారం ఉదయానికి ఉత్తరాంధ్ర తీరం దిశగా రానుంది. మూడో తేదీ నుంచి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, దక్షిణ ఒడిశాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, ఉభయ గోదావరి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. దీనికి 'జావద్' అని నామకరణం చేశారు.

## పంచాయతీ గ్రాంట్ల కింద రూ.969 కోట్లు

న్యూఢిల్లీ: 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు ఈ ఆర్థిక సంవత్సరంలో పంచాయతీ గ్రాంట్ల కింద ఆంధ్రప్రదేశ్‌కు రూ. 1,939 కోట్లు కేటాయించగా ఇప్పటివరకు రూ. 969 కోట్లు విడుదల చేసినట్లు కేంద్ర పంచాయతీరాజ్ శాఖ సహాయమంత్రి కె.ఎం.పాటిల్ చెప్పారు. రాజ్యసభలో బుధవారం వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ.. గత ఆర్థిక సంవత్సరంలో పంచాయతీ గ్రాంట్ల కింద ఏపీకి కేటాయించిన రూ. 2,625 కోట్లను విడుదల చేసినట్లు తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వలన సంభవించిన పంట, ఆస్తి నష్టానికి సంబంధించి రూ. 895 కోట్లను రాష్ట్ర విపత్తుల ప్రతిస్పందన (ఎస్‌డీఆర్‌ఎఫ్) నిధికి కేంద్ర ప్రభుత్వ వాటాగా ముందస్తుగానే విడుదల చేసినట్లు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానంద్‌రాయ్ తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ.. గత నవంబర్‌లో సంభవించిన భారీ వర్షాలు, వరదల కారణంగా పెద్ద ఎత్తున పంట, ఆస్తి నష్టం జరిగినట్లుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలిపిందని చెప్పారు. ప్రకృతి వైపరీత్యాలు, విపత్తులు సంభవించినపుడు బాధితులకు తక్షణ సాయం, పునరావాసం కల్పించేందుకు ఎస్‌డీఆ ర్‌ఎఫ్ నుంచి నిధులను వినియోగించేందుకు వీలుగా ఈ ఆర్థిక సంవత్సరంలో ఏపీకి కేటాయించిన రూ. 1,192.80 కోట్లలో కేంద్ర ప్రభుత్వ వాటా రూ. 895.20 కోట్లను రెండు వాయిదాలుగా విడుదల చేసినట్లు తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బృందం పర్యటించి పరిస్థితి తీవ్రతను అంచనా వేసిన అనంతరం అవసరమైతే జాతీయ విపత్తుల ప్రతిస్పందన నిధి (ఎన్‌డీఆర్‌ఎఫ్) నుంచి అదనపు సహాయం అందుతుందన్నారు. ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ నిధులను సహాయ చర్యలకు మాత్రమే వినియోగించాలి తప్ప నష్టపరిహారం చెల్లించడానికి కాదని స్పష్టంచేశారు.



ఆంధ్రప్రదేశ్ దిశ బిల్లు ? క్రిమినల్ లా (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు?2019, ఆంధ్రప్రదేశ్ దిశ (మహిళలు మరియు పిల్లలపై నిర్దిష్ట నేరాలకు సంబంధించిన ప్రత్యేక న్యాయస్థానాలు) బిల్లు?2020 రాష్ట్రపతి పరిశీలన, ఆమోదం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి స్వీకరించామని వైఎస్సార్‌సీపీ ఎంపీ పరిమళ్ నత్వానీ అడిగిన ప్రశ్నకు సమాధానంగా కేంద్ర హోంశాఖ సహాయమంత్రి అజయ్‌కుమార్ మిశ్రా తెలిపారు.ఎహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ తమ అభిప్రాయాలు, వ్యాఖ్యలను తెలిపిందన్నారు. అనంతరం ఈ బిల్లులను న్యాయశాఖకు పంపామని చెప్పారు.

## టీటీడీ భవనం దగ్గర ఉద్రిక్తత..

### సీఎం టాటూతో మహిళ నిరసన

తిరుపతి: టీటీడీ పరిపాలన భవనం దగ్గర ఉద్రిక్తత నెలకొంది. కాంట్రాక్ట్ కార్మికులు ఆరు రోజులుగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్నారు. సీఎం జగన్ పర్యటన నేపథ్యంలో పోలీసులు నిరసనకారులను అరెస్టు చేసేందుకు సిద్ధమయ్యారు. తమ సమస్యలను పరిష్కరించాలని కార్మికులు నిరసన తెలుపుతున్నారు. గురువారం సాయంత్రం మూడు గంటలకు సీఎం జగన్ తిరుపతికి రానున్నారు. ఓ కార్మికురాలు తన చేతిపై ముఖ్యమంత్రి పచ్చబొట్టు పొడిపించుకుంది. ఆమె కూడా నిరసన కార్యక్రమంలో పాల్గొంది. ఈ సందర్భంగా ఆమె ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ ఆరు రోజులుగా నిరసన చేస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని, పైగా తాము వాష్ రూమ్‌కు వెళ్లకుండా తాళాలు వేశారని ఆవేదన వ్యక్తం చేసింది. తమ సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఆందోళన ఆపేది లేదని, పోలీసులు కొట్టినా.. జైల్లో పెట్టినా భయపడేది లేదని ఆమె స్పష్టం చేసింది

## 3 రాజధానుల బిల్లులపై చర్చోపచర్చలు

విజయవాడ, డిసెంబర్ 2, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మూడు రాజధానుల చట్టాన్ని రద్దు చేశారు. అదే సమయంలో కొత్త బిల్లులతో వస్తామని శాసనసభలోనే ప్రకటించారు. అంటే మూడు రాజధానులతోనే జగన్ వచ్చే ఎన్నికలకు వెళ్తారు. మూడు రాజధానుల చట్టం, సీఆర్డీఏ రద్దు చట్టం వంటివి న్యాయస్థానాల్లో నిలబడే అవకాశాలు లేవు. చట్టాల్లో లోపాలను గుర్తించిన ప్రభుత్వం దానిని సరి చేసుకోవడానికి ఇప్పుడు పాత వాటిని రద్దు చేసిందనే చెప్పాలి. అయితే కొత్తగా జగన్ ప్రభుత్వం తెచ్చే బిల్లులు ఎలా ఉండబోతున్నాయి? అన్న చర్చ పార్టీలో జరుగుతుంది. మూడు రాజధానుల్లో కొంత మార్పు చోటు చేసుకునే అవకాశముంది. న్యాయ రాజధానిని అమరావతిలోనే కొనసాగించనున్నారు. శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం హైకోర్టును అప్పట్లో గుంటూరులోనే ఉంచాలని నిర్ణయించారు. శ్రీబాగ్ ఒప్పందం విషయాన్ని కూడా శాసనసభలో జగన్ ప్రస్తావించారు. న్యాయరాజధానిని కర్నూలులో ఏర్పాటు చేయడం ఈ మూడేళ్లలో సాధ్యం కాకపోవచ్చు. అందుకు కేంద్ర ప్రభుత్వం సహకారం అవసరం. వాళ్ల కాళ్లావేళ్లా పడాలి. రాష్ట్రపతి ఆమోదముద్రతో పాటు సుప్రీంకోర్టు కూడా న్యాయ రాజధాని కర్నూలులో ఏర్పాటుపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఈ తలనొప్పులు భరించే సమయం జగన్ కు లేదు. అందుకే న్యాయరాజధానిని అమరావతిలోనే ఉంచి శాసన రాజధానిని కర్నూలుకు తరలించాలని భావిస్తున్నట్టు సమాచారం. శాసన రాజధాని తరలింపును ఎవరూ అడ్డుకోలేరు. దానికి కేంద్ర సహకారం కూడా అవసరం లేదు. ఇక పరిపాలన రాజధానిని విశాఖకే తరలిస్తారు. కొత్తగా వచ్చే బిల్లుల్లో ఈ మార్పులు ఉంటాయని పార్టీలో పెద్దయెత్తున చర్చ జరుగుతుంది. గేమ్ మీరే కాదు నేను కూడా ఆడగలనని జగన్ ప్రత్యర్థులకు చెప్పేందుకే ఈ చట్టాలను రద్దు చేశారంటున్నారు. బహుశ సెప్టంబరు మొదటి వారంలో ఈ బిల్లులు వచ్చే అవకాశం ఉందని కూడా ప్రచారం జరుగుతుంది.

## తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో జగన్ టూర్

కడప, డిసెంబర్ 2, (న్యూస పల్స్)ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వానగండం ఇప్పుడప్పుడే వదిలేలా లేదు.. ఇటీవల తుఫాన్ ప్రభావంతో దక్షిణాంధ్ర కకావిలమైతే, తాజాగా మరో తుఫాన్ ఉత్తరాంధ్ర వైపు దూసుకువస్తోంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఉత్తరాంధ్రకు 'జావద్' తుపాన్ ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ఆయా జిల్లాల కలెక్టర్లు, సీఎం కార్యాలయం అధికారులతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో గురువారం జరిగిన ఈ సమీక్షలో.. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట్ల ప్రత్యేక పునరావాస కేంద్రాలను తెరిచేందుకు అన్ని రకాలుగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ముంపు ప్రాంతాలను గుర్తించి, లోతట్టు ప్రాంతాల వారిని అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సీఎం దిశానిర్దేశం చేశారు. తుపాన్ వల్ల ఉత్పన్నమయ్యే పరిస్థితుల వల్ల ఏ ఒక్కరూ ఇబ్బంది పడకుండా చూడాలని సీఎం ఆదేశించారు. మరోవైపు ఉత్తరాంధ్రలో తుపాన్ సహాయ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించే బాధ్యతను ముగ్గురు సీనియర్ అధికారులకు సీఎం అప్పగించారు. శ్రీకాకుళం జిల్లాకు హెచ్.అరుణ్‌కుమార్, విజయనగరం జిల్లాకు కాంతిలాల్‌దండే, విశాఖ జిల్లాలకు శ్యామలరావును నియమించారు. వారు వెంటనే ఆయా జిల్లాలకు చేరుకుని తుపాన్ సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించాలని సీఎం జగన్ ఆదేశించారు. ఇదిలావుంటే, దక్షిణ థాయ్‌లాండ్ పరిసరాల్లో ఏర్పడిన అల్పపీడనం భారత్ వైపు దూసుకువస్తుంది. దీనికి 'జావద్' అని నామకరణం చేశారు. ఇది అండమాన్ సముద్రం పరిసరాల్లోకి ప్రవేశించి, ఆ తరువాత పశ్చిమ వాయవ్యంగా పయనించి గురువారానికి వాయుగుండంగా మారి ఆగ్నేయ, తూర్పు మధ్య బంగాళాఖాతంలోకి ప్రవేశిస్తుంది. ఆ తరువాత 24గంటల్లో వాయవ్యంగా పయనించి తుఫాన్‌గా మారనుంది


## ఏపీలో ఆర్థిక దుస్థితి ఎలా ఉందో తెలుసుకోవాలి: కనకమేడల

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగులకు జీతాలిచ్చే పరిస్థితి లేదని పార్లమెంట్‌లో వైసీపీ ఎంపీ భరత్ చెప్పారని టీడీపీ రాజ్యసభ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఏపీలో ఆర్థిక దుస్థితి ఎలా ఉందో తెలుసుకోవాలన్నారు. చంద్రబాబు వల్లే ఈ ఆర్థిక పరిస్థితి అని సభను తప్పుదారి పట్టించారన్నారు. 63 ఏళ్లలో రాష్ట్రానికి రూ. 3 లక్షల 14 వేల కోట్ల అప్పు మాత్రమే ఉందని, జగన్ అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లలో రూ. 3 లక్షల 8 వేల కోట్ల అప్పు చేశారని ఆరోపించారు. ఫైనాన్స్ కార్పొరేషన్ పెట్టి గ్రామ పంచాయతీల నిధుల్ని డైవర్ట్ చేశారని కనకమేడల విమర్శించారు. కేంద్రం నుంచి ఏపీకి వచ్చే నిధుల్ని దారి మళ్లించారన్నారు. విద్యుత్ సంస్థలకు బకాయిలు కూడా



చెల్లించడం లేదని, అప్పులన్నీ వైసీపీ ప్రభుత్వం చేసి చంద్రబాబుపైకి నెట్టడమేంటని ప్రశ్నించారు. తాము చెప్పే లెక్కలు అవాస్తవమైతే శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జగన్ విధానాల వల్లే ఏపీ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిందని విమర్శించారు. అమరావతి ప్రాజెక్టును అర్థాంతరంగా ఆపడం వల్లే ఈ దుస్థితి ఏర్పడిందని కనకమేడల అన్నారు.

## కర్ణాటకలో ఒమిక్రాన్ కేసులు :: కేంద్రం ప్రకటన.



న్యూఢిల్లీ: ఇండియాలో ఒమిక్రాన్ కేసులు నమోదు అయినట్లు ఇవాళ కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. దేశంలో రెండు ఒమిక్రాన్ వేరియంట్ కేసులు నమోదు అయినట్లు ఆరోగ్యశాఖ కార్యదర్శి లవ్ అగర్వాల్ తెలిపారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాన్ని తెలిపారు. దేశంలో ఇప్పటి వరకు రెండు ఒమిక్రాన్ కేసులు నమోదు అయ్యాయని, ఆ రెండూ కర్నాటకలో నమోదు అయినట్లు ఆయన చెప్పారు. జీనోమ్ పరీక్షల ద్వారా ఒమిక్రాన్ వేరియంట్ ఉన్నట్లు ధ్రువీకరించామన్నారు. ప్రపంచవ్యాప్తంగా 29 దేశాల్లో ఇప్పటి వరకు 373 మందికి ఒమిక్రాన్ వేరియంట్ ఉన్నట్లు గుర్తించారన్నారు. 66, 46 ఏళ్లు ఉన్న ఇద్దరికి ఒమిక్రాన్ వేరియంట్ సోకింది. కేంద్ర ఆరోగ్యశాఖ ఆధీనంలో ఉన్న 37 ల్యాబ్‌ల ఇన్‌సాకాగ్ కాన్సార్టియమ్ చేపట్టిన జీనోమ్ సీక్వెన్సింగ్ ద్వారా ఒమిక్రాన్ వేరియంట్‌ను గుర్తించామని ఐసీఎంఆర్ డీజీ బల్‌రామ్ భార్గవ్ తెలిపారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కానీ అవగాహన తప్పనిసరి అన్నారు. సరైన కోవిడ్ ప్రవర్తనానియమావళి పాటించాలని భార్గవ్ చెప్పారు.

70 శాతం కేసులు యూరోప్‌లో..దేశవ్యాప్తంగా 49 శాతం వయోజనులకు రెండు డోసుల వ్యాక్సినేషన్ పూర్తి అయ్యిందని కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. రెండవ డోసు తీసుకుంటున్నవారి సంఖ్య క్రమంగా పెరుగుతున్నట్లు ఆరోగ్యశాఖ కార్యదర్శి లవ్ అగర్వాల్ తెలిపారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా వ్యాక్సినేషన్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన చెప్పారు. యురోపియన్ దేశాల్లో కోవిడ్ కేసుల సంఖ్య మళ్లీ పెరిగినట్లు ఆయన తెలిపారు. ప్రపంచంలో దాదాపు 70 శాతం కేసులు అక్కడే ఉన్నట్లు ఆయన వెల్లడించారు. గడిచిన వారంలో కేవలం యూరోప్‌లోనే 70 శాతం కేసులు నమోదు అయినట్లు లవ్ అగర్వాల్ చెప్పారు. ఇండియాలో కేరళ, మహారాష్ట్రలో సగటున పదివేల యాక్టివ్ కేసులు ఉన్నట్లు ఆయన చెప్పారు. ఇండియాలో నమోదు అవుతున్న కేసుల్లో 55 శాతం ఆ రాష్ట్రాల్లోనే ఉన్నట్లు ఆయన వెల్లడించారు.

## వరద బాధితులను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుంది: మంత్రి పెద్దిరెడ్డి



చిత్తూరు: వరదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా చంద్రబాబు రాజకీయాలే చేస్తారని పంచాయతీరాజ్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చంద్రబాబు పర్యటనలో అడుగడుగునా టీడీపీ జెండాలే కనిపించాయని విమర్శించారు. తమ నాయకుడు..

సీఎం జగన్ చిత్తూరు పర్యటన నేపథ్యంలో తాము.. ఎక్కడా ?కూడా ఫ్లెక్సీలను ఏర్పాటు చేయలేదని మంత్రి పెద్దిరెడ్డి అన్నారు. టీడీపీ నేతలు.. ప్రచారం కోసం మాత్రమే వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారని ఎద్దేవా చేశారు. వరదలలో నష్టపోయిన బాధితులను తమ ప్రభుత్వం అన్నివిధాల ఆదుకుంటుందని మంత్రి పెద్దిరెడ్డి స్పష్టం చేశారు

# సంపాదకీయం

శుక్రవారం 03 డిసెంబరు 2021

## రికార్డు బద్దలు కొట్టిన జి.ఎస్.టి

వస్తు సేవల పన్ను (జీఎస్టీ) గణాంకాలను ప్రభుత్వం విడుదల చేసింది ఇప్పటికే జీఎస్టీ నష్ట పరిహారం పై.. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని? ఆమె క్లారిటీ ఇచ్చారు.నవంబర్ 2021లో జీఎస్టీ వసూళ్లు 1,31,526 కోట్ల రూపాయలుగా ఉన్నాయి. అక్టోబర్‌తో పోలిస్తే జీఎస్టీ వసూళ్ళలో పెరుగుదల కనిపించింది. అక్టోబర్ నెలలో జీఎస్టీ వసూళ్లు 1.30 లక్షల కోట్లు. దేశంలో జీఎస్టీ అమలు తర్వాత ఇది రెండో అతిపెద్ద వసూళ్లు. ఈ ఏడాది ఏప్రిల్‌లో అత్యధిక జీఎస్టీ వసూళ్లు నమోదయ్యాయి. అప్పుడు 1.41 లక్షల కోట్లు జీఎస్టీ ద్వారా వసూలు అయ్యాయి. అయితే నవంబర్‌లో కలెక్షన్లు ఆశించిన స్థాయిలో లేవు. నవంబర్‌లో జీఎస్టీ వసూళ్లు ఇప్పటివరకు ఉన్న అన్ని రికార్డులను బద్దలు కొట్టవచ్చని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ అంచనా వేసింది.పన్ను వసూళ్లలో సీజీఎస్టీ వాటా రూ.23,978 కోట్లుగా ఉంది. ఐజీఎస్టీ వాటా రూ.66,815 కోట్లు కాగా, రాష్ట్రాల వాటా రూ.31,127 కోట్లు. ఐజీఎస్టీలో రూ.32,165 కోట్లు దిగుమతి కాగా, రూ.9,607 కోట్లు సెస్‌గా మిగిలిపోయాయి. గతేడాది నవంబర్‌లో రూ.1.04 లక్షల కోట్లతో పోలిస్తే ఈ ఏడాది నవంబర్‌లో పన్ను వసూళ్లు 25% ఎక్కువ. 2019-20 నవంబర్‌తో పోలిస్తే ఇది 27% ఎక్కువ.అక్టోబర్‌లో మొత్తం 7.35 కోట్ల ఈ-బిల్లులు వచ్చాయి. ఇప్పటి వరకు అత్యధిక ఈ-బిల్ జనరేషన్ మార్చి 2021లో జరిగింది. దీని ప్రభావం ఏప్రిల్ 2021లో రికార్డ్ కలెక్షన్ రూపంలో చూపబడింది. వాస్తవానికి, ఇ-బిల్లు రూపొందించిన తర్వాతి నెలలో పన్ను వసూలు డేటా వస్తుంది. అక్టోబర్‌లో జీఎస్టీ వసూళు రూ.1.3 లక్షల కోట్లు. ఇది 2020 అక్టోబర్‌తో పోలిస్తే 34% ఎక్కువ.జీఎస్టీ కౌన్సిల్ సమావేశం నవంబర్ 27న జరగాల్సి ఉండగా వాయిదా పడింది. ఈ సమావేశంలో జీఎస్టీ రేటు, శ్లాబ్‌ను మార్చాలని నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఈ విషయంలో ఫిట్‌మెంట్ కమిటీ పలు సిఫార్సులు చేసింది. అయితే నవంబర్‌లో ఈ-బిల్లు ఉత్పత్తి తగ్గింది. అంటే డిసెంబరులో పన్ను వసూళ్లు తక్కువగా ఉంటాయన్నారు. నవంబర్‌లో రోజుకు సగటున 18.76 లక్షల ఈ-బిల్లులు జనరేట్ అయ్యాయి. అక్టోబర్‌లో రోజుకు 23.70 లక్షల బిల్లులు వచ్చాయి.ఈ ఆర్థిక సంవత్సరం నుంచి అంటే ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు జీఎస్టీ వసూళ్లను పరిశీలిస్తే.. మే నెలలో రూ.1.02 లక్షల కోట్ల వసూళ్లు వచ్చాయి. జూన్‌లో రూ.92,840 కోట్లకు తగ్గింది. జూలైలో మళ్లీ రూ.లక్ష కోట్లు దాటి రూ.1.16 లక్షల కోట్లకు చేరుకోగా, ఆగస్టులో రూ.1.12 లక్షల కోట్లకు చేరుకుంది. సెప్టెంబర్‌లో రూ.1.17 లక్షల కోట్లు, అక్టోబర్‌లో రూ.1.30 లక్షల కోట్లుగా ఉంది. మార్చిలో జీఎస్టీ వసూళ్లు రూ.1.23 లక్షల కోట్లు. నవంబర్ 2020 నుండి ఇప్పటి వరకు ఒక సంవత్సరం వ్యవధిలో, రూ. 1 లక్ష కోట్ల కంటే తక్కువ వసూలు చేసిన ఏకైక నెల జూన్. మిగిలిన నెలలో లక్ష కోట్ల రూపాయలకు మించి ఉంది.. దేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు? కేంద్ర ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. జీఎస్టీత నష్ట పరిహారం పై ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ లోక్ సభలో కీలక ప్రకటన చేశారు. జీఎస్టీ అమలు వల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు జరిగే?. నష్టానికి ఐదేళ్ళపాటు పరిహారం చెల్లించడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చెప్పారు.ఈ పరివర్తన కాలంలో 2015-16ను ప్రాతిపదిక సంవత్సరంగా తీసుకుని, ఆ సంవత్సరం ఆదాయంపై సంవత్సరానికి 14 శాతం రెవిన్యూ వృద్ధి ఉండే విధంగా? రాష్ట్రాల రెవిన్యూను కాపాడతామని తెలిపారు. జీఎస్టీ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం ఈ బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి ఉందని తెలిపారు. జీఎస్టీ నష్ట పరిహారం రాష్ట్రం కూడా ఆందోళన చెందనవసరం లేదని ఆర్థిక మంత్రి నిర్మల సీతా రామన్ స్పష్టం చేశారు.

# పెద్ద నిర్మాతలకు కష్టాలు

విజయవాడ, డిసెంబర్ 2, (న్యూస్ పల్స్)ప్రమోషన్లు సరే? కలెక్షన్ల మాటేంటి? పైకి గంభీరంగా కనిపిస్తున్నారు గాని?పెద్ద సినిమా నిర్మాతల గుండెల్లో ఈ గుబులు మామూలుగా లేదు. రోజుకు నాలుగాటలు మాత్రమే.. అంతకు మించి షోలు వేస్తే తోలు తీసుడే అని డైరెక్ట్ గా వార్నింగ్ ఇచ్చిన ఏపీ సర్కారుతో పెద్ద చిక్కొచ్చి పడింది నిర్మాతలకు. డిసెంబర్ నెల మొదలైపోతోంది. అఖండతో మొదలుపెడితే నెక్స్ట్ సమ్మర్ దాకా వారానికో పెద్ద సినిమా చొప్పున రిలీజ్ కోసం క్యూలో నిలబడ్డాయి.పెద్ద హీరోల సినిమాలకు అభిమానులే ఆక్సిజన్! వాళ్లతో వచ్చే ఓపెనింగ్స్ మాత్రమే సినిమాను నిలబెట్టేది. కానీ? మొదటి మూడురోజుల్లో పడే బెనిఫిట్ షోలతో మాత్రమే ఓపెనింగ్స్ బలపడేది. 'ఒరిజినల్ టాక్' బైటికొచ్చి అసలు రంగు బైటపడేలోపలే ఫ్యాన్ ఫాలోయింగ్ ని క్యాష్ చేసుకోవాలి. లేదంటే.. మొదటికే మోసం. అదనపు ఆటలు లేకపోతే మినిమమ్ ఓపెనింగ్స్ రావు.. ఒక సినిమా టాక్ బైటికొచ్చేలోపే మరో సినిమా రిలీజైపోతుంటే? థియేటర్లో వుండే సినిమాకు 'లాంగ్ రన్' ఛాన్స్ లేదు. అందుకే? అడకత్తెరలో పోకచెక్కలా? అగమ్య గోచరంగా మారింది పెద్ద సినిమాల పరిస్థితి.ఏపీ సర్కార్ చేసిన చట్టసవరణతో బిగ్ మూవీస్ నిర్మాతల గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్టయింది. మన సినిమాలు రిలీజయ్యేలోగా ఏదో ఒకటి చేసి సీఎంను ప్రసన్నం చేసుకోవాలని, బెనిఫిట్ షోస్ కి పర్మిషన్లు తెప్పించుకోవాలని అందరికీ వుంది. కానీ పిల్లి మెళ్ళో గంట కట్టేదెవరన్నదే ప్రశ్న. ఇది సక్రమంగా లేదు? పొరుగు రాష్ట్రాల్లోలాగే మాకూ సమన్యాయం కావాలి అంటూ ఒక ట్వీట్ చేసి చేతులు దులుపుకున్నారు మెగాస్టార్ చిరంజీవి. అప్పుడప్పుడూ ధైర్యంగా గొంతెత్తి మాట్లాడే దగ్గుబాటి సురేష్ బాబు కూడా మైకుల ముందు నాలుగు మాటలతో సరిపెట్టేశారు. చిన్న హీరో అయినా స్టేజినెక్కి పెద్దగా గొంతు చేసుకునే నేచురల్ స్టార్ నానీ కూడా 'నేను ఎప్పుడో మాట్లాడేశా? ఇక పెద్దోళ్లే చూసుకోవాలి' అంటూ స్కైలాబ్ ఈవెంట్ లో సైడ్ ఇచ్చుకున్నారు.రిపబ్లిక్ ఈవెంట్ లో ఆంతెత్తున అరిచినందుకు 'నీవల్లే రొచ్చయింది' అని అపవాదును మూటకట్టుకున్నారు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్.మంత్రి పేర్ని నాని అయితే? సినిమాటోగ్రఫీ శాఖ సీఎం దగ్గరే వుంది? ఆయనేది చెబితే నేను అదే చేస్తా అంటూ చేతులెత్తేశారు. ఇప్పటికే చాలా చేసి చేతులు కాల్చుకున్నాం.. మా వల్ల కాదు అంటూ దిల్ రాజు లాంటి వాళ్లంతా ప్రేక్షపాత్ర వహిస్తున్నారు. కొందరికి రాజకీయ పట్టింపులు, మరికొందరికి భేషజాలు? ఇప్పుడు ముందుకొచ్చేదెవ్వరు.? పెద్ద సినిమాల్ని గట్టెక్కించే పెద్దన్న జాడ ఎక్కడ? అంటూ ఇండస్ట్రీస్‌లో పెద్ద చర్చ జరుగుతోంది.

రేట్లు ఫిక్స్ చేసిన సర్కార్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సినిమా టికెట్లను ఆన్లైన్ విధానంలో అమ్మేందుకు జగన్మోహన్ రెడ్డి సర్కార్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు ఇప్పటికే చిత్ర పరిశ్రమలోని ప్రముఖ నిర్మాతలతో చర్చలు జరిపింది జగన్ సర్కార్.ఈ నేపథ్యంలోనే ఆన్లైన్ టికెట్ విధానానికి మొగ్గుచూపింది సర్కార్. అయితే తాజాగా టికెట్ల ధరలను ప్రభుత్వమే విడుదల చేసింది. మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, మున్సిపాలిటీ ఏరియా, నగర పంచాయితీ ఏరియా, గ్రామపంచాయతీ ఏరియాల వారీగా టికెట్ల ధరలను ఫిక్స్ చేసింది ప్రభుత్వం. ఈ టికెట్ల ధరలను ఫైనల్ చేస్తూ జీవో కూడా జారీ చేసింది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం. ప్రతిరోజు కేవలం నాలుగు షోలు మాత్రమే నిర్వహించాలని? ప్రభుత్వం ఖరారు చేసిన ధరలకే ఇకనుంచి సినిమా టికెట్లు అమ్మ నున్నట్టు జీవోలో పేర్కొంది. ఇక నుంచి టికెట్లు ఆన్ లైన్ లోనే తీసుకోవాలని పేర్కొంది ప్రభుత్వం. కాగా టిక్కెట్ల ధరలను పెంచాలని నిర్మాతలు.. ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే.

# చంద్రబాబు మాట మీద నిలబడతారా



విజయవాడ, డిసెంబర్ 2, (న్యూస్ పల్స్)చంద్రబాబు నాయుడు మాట మీద నిలబడతారా? వలస పక్షులకు అవకాశం ఇవ్వరా? కీలక నేతలు చివరి నిమిషంలో వస్తే చంద్రబాబు పార్టీలో చేర్చుకోరా? అంటే కొందరు ఊ... అని మరి కొందరు ఉహూ అని అంటుండటం విశేషం. చంద్రబాబుకు 175 నియోజకవర్గాల్లో నేతలున్నారు. కొందరు పార్టీని వీడివెళ్లిపోయినా అక్కడ మరొకరికి అవకాశం ఇచ్చేంత బలమైన నేతలు తెలుగుదేశం పార్టీకి ఉన్నారు. కానీ ఎప్పుడైనా రాజకీయాల్లో చివరి నిమిషంలోనే చేరికలు, వలసలు ఉంటాయి. ఎన్నికల సమయంలో టిక్కెట్ దక్కక కొందరు, పార్టీలో ఇమడలేక మరికొందరు పార్టీలు మారుతుంటారు. వారికి వ్యక్తిగత బలం ఉంటుంది. నియోజకవర్గంలో ఉన్న వ్యక్తిగత క్యాడర్, ఓటు బ్యాంకు ఉన్న నేతలు అనేక మంది ఉన్నారు. ఉదాహరణకు ధర్మవరంలో వరదాపురం సూరి, జమ్మలమడుగులో ఆదినారాయణరెడ్డి, సుజనా చౌదరి, సీఎం రమేష్, టీజీ వెంకటేష్ వంటి వారు ఉన్నారు. ఆర్థికంగా బలమైన... వీరు కేవలం ఓట్లు మాత్రమే కాకుండా ఆర్థికంగా కూడా బలమైన నేతలు. ఒకవేళ వారు వస్తానంటే చంద్రబాబు కాదంటారా? వలస పక్షులకు ఇక పార్టీలో చేరే అవకాశం లేదని చెప్పిన చంద్రబాబు మాట మీద నిలబడతారా? అన్న చర్చ జరుగుతుంది. అయితే ఎన్నికల్లో గెలవాలంటే మడి కట్టుకుని కూర్చుంటే సరిపోదు. 2019 ఎన్నికల సమయంలోనూ అనేకమంది టీడీపీ నేతలు వైసీపీలో చేరిపోయారు. వారివల్ల పార్టీ గెలవకపోయినా చేరికల వల్ల ఎన్నికల సమయంలో పార్టీకి హైప్ వచ్చింది.. మరి గతంలో తాను అధికారంలో ఉన్నప్పుడు 23 మంది వైసీపీ ఎమ్మెల్యేలను చంద్రబాబు పార్టీలో చేర్చుకున్నారు. వారిలో చాలా మందికి టిక్కెట్లను చంద్రబాబు ఇవ్వలేదు. ఇచ్చిన వారిలో ఒక్క గొట్టిపాటి రవికుమార్ మాత్రమే గెలిచారు. అయితే చంద్రబాబు చేసిన స్టేట్ మెంట్ పార్టీ కార్యాలయం గడప దాటదు. ఎన్నికల సమయంలో చేరికలు మామూలే. బలమైన చోట వారికి టిక్కెట్లు కూడా ఇవ్వాల్సి ఉంటుంది. అప్పుడే గెలుపు సాధ్యమవుతుంది. మరి చంద్రబాబు చేసిన ఈ వ్యాఖ్యల వెనక మరో ఉద్దేశ్యం కూడా లేకపోలేదు. కష్టపడిన వారికే గుర్తింపు అన్నారంటే వారికే టిక్కెట్ అనుకుని ఈ మూడేళ్లు చొక్కాలు చించుకుని సైకిల్ ను పరుగులు తీయిస్తారని కావచ్చు. చూడాలి చంద్రబాబు స్టేట్ మెంట్ ఏ మేరకు వర్క్ అవుట్ అవుతుందో?

# కోటంరెడ్డి తీరే వేరా

నెల్లూరు, డిసెంబర్ 2, (న్యూస్ పల్స్)ఆయనదో టైపు..! అందరూ ఒకలా ఉంటే ఆయన మరోలా ఉంటారు. కమ్యూనిస్టు బ్యాక్ గ్రౌండ్ ఉన్న ఆ నేతది ఎప్పుడూ డిఫరెంట్ స్టైలే. ఆయనకు పార్టీ కంటే సొంత ముద్ర వేసుకోవడమే బాగా ఇష్టం. తాజాగా ఆయన చేసిన పనితో పార్టీ విస్తుపోయింది.రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. ఏది చేసినా తన ముద్ర ఉండేలా చూసుకుంటారు. వరసగా రెండుసార్లు గెలిచిన కోటంరెడ్డి పార్టీకి తలనొప్పిగా మారారట. ఇప్పటికే ఆయన మీదా చాలా చాలా ఆరోపణలు ఉన్నాయి. నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని తనకు అడ్డాగా చేసుకున్న శ్రీధర్ రెడ్డి.. అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు బహిరంగంగానే చెప్పుకొంటుంటారు. పార్టీకి కూడా ఆ విషయాలు తెలుసునట. అయినా ఎమ్మెల్యే స్పీడ్ ఎక్కడా తగ్గలేదు. చెప్తే వినరని అనుకున్నారో ఏమో పార్టీ వైపు నుంచి కూడా ఆయనకు ఎవరూ ఏమీ చెప్పడంలేదనే? స్థానికులు అనుకుంటున్నారట.పార్టీ కంటే తన సొంత ముద్రతోనే గెలవాలనేది? జనంలో గుర్తింపు ఉండాలనేది శ్రీధర్ రెడ్డి అజెండా. గతంలో ఓసారి పాదయాత్ర చేస్తే అందులో వైసీపీ జెండా ఎక్కడా కనిపించకుండా చేశారు. అప్పుడు పార్టీ ప్రతిపక్షంలో ఉండటంతో పెద్దలు కూడా దాన్ని పెద్దగా పట్టించుకోలేదు. పార్టీ పిలుపుతో సంబంధంలేకుండా తనకు తాను సొంతంగా కార్యక్రమాలు రూపొందించుకుని జనంలోకి వెళ్లడం ఆయనకు అలవాటు. పార్టీ పేరు చెప్పడం ఎందుకు అనుకుంటారో?. లేక చెప్తే నష్టం అనుకుంటారో తెలియదు కానీ? శ్రీధర రెడ్డి మాత్రం తను అనుకున్నదే చేసేస్తారు.అమరావతినే ఏపీ రాజధానిగా కొనసాగించాలనే డిమాండ్‌తో భూములు ఇచ్చిన రైతులు మహాపాదయాత్ర చేస్తున్నారు. ప్రస్తుతం ఈ యాత్ర నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఉంది. భారీ వర్షాల కారణంగా రెండు రోజుల నుంచి యాత్రను నిలిపివేసి అక్కడే మకాం వేశారు. దాదాపు 23 మూడు రోజుల నుంచి యాత్ర జరుగుతోంది. గుంటూరు, ప్రకాశం జిల్లాలగుండా నెల్లూరు జిల్లాలోకి ప్రవేశించింది పాదయాత్ర. టీడీపీ, బీజేపీ, సీపీఐ, సీపీఎం నేతలు యాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ యాత్రను యాత్రే కాదు.. అది టీడీపీ స్పాన్సర్డ్ ప్రోగ్రాం, పాల్గొనేవారంతా పెయిడ్ ఆర్టిస్టులని వైసీపీ ఎదురుదాడి చేస్తూనే ఉంది. మరోవైపు అసెంబ్లీ మూడు రాజధానుల చట్టాన్ని రద్దు చేసింది. త్వరలో పకడ్బందీగా మరో చట్టాన్ని తెస్తామని కూడా చెబుతోంది. అమరావతి విషయంలో వైసీపీకి అంత పట్టుదల ఉందన్న మాట.అలాంటి అమరావతి కోసం జరుగుతున్న పాదయాత్రలో వైసీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రత్యక్షం అయ్యారు. రైతులు బస చేస్తున్న శిబిరంలోకి వెళ్లిన కోటంరెడ్డి.. వారిని అప్యాయంగా పలకరించారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్య వచ్చినా తనకు తెలియజేయాలని.. తాను అండగా ఉంటానని చెప్పి ఫోన్ నంబర్ సైతం ఇచ్చేశారు. జై అమరావతి అని నినాదం చేయాలని, ఉద్యమం తాలుక ఆకుపచ్చ కండువా వేసుకోవాలని అక్కడి వారు కోరగా? అలా చేయలేనని తనకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయని చెప్పారట ఎమ్మెల్యే. అమరావతి ఒక్కటే రాజధానిగా ఉండటానికి వైసీపీ వ్యతిరేకం. ఆ పార్టీలో ఉన్న అందరిదీ అదే మాట కావాలి. అదేమాట చెప్పాల్సిన శ్రీధర్ రెడ్డి? తనకు కొన్ని ఇబ్బందులు ఉన్నాయంటూ?. తను అనుకూలమైనా? పార్టీ కాదు అన్నట్టు అర్థం వచ్చేలా మాట్లాడారట.ఎమ్మెల్యే ఇలా వెళ్లారో లేదో అలా మీడియాలో ఈ వార్తలు ప్రముఖంగా వచ్చాయి. పార్టీ కూడా ఆరా తీసింది. కోటంరెడ్డి ఎందుకు ఇలా? అని అడిగారట. తన ఉద్దేశం వేరని నచ్చజెప్పేందుకు శ్రీధర్ రెడ్డి ప్రయత్నించారట. అయినా సంతృప్తి చెందని తాడేపల్లి? మీడియా సమావేశం పెట్టి పార్టీ లైన్ దాటకుండా దాని నుంచి బయటపడేలా మాట్లాడమని చెప్పారట. ఎంత మాట్లాడినా.. ఏం చెప్పినా? జరగాల్సిన డామేజీ జరిగిపోయిందని అగ్రనేతలు ఆయనపై గుర్రుగా ఉన్నారట.

# గుంటుపల్లిలో దొంగల ముఠా హల్ చల్

విజయవాడ కృష్ణా జిల్లా గుంటుపల్లిలో ఓ దొంగల ముఠా హల్చల్ చేసింది. మొత్తం ఐదుగురు అగంతకులు మారణాయుధాలతో అర్ధరాత్రి నల్లూరి అపార్ట్మెంట్లోకి ప్రవేశించారు. మొదటి అంతస్తులో ఉండే ఇళ్లలోకి దూరి దొంగతనానికి ప్రయత్నించారు. అయితే ఇంటి తలుపులు పగలగొట్టే శబ్దాలు విని అపార్ట్మెంట్ వాసులు నిద్రలేచారు. అప్రమత్తమై లైట్లు వేయడంతో దొంగల ముఠా భయంతో అక్కడి నుంచి పరారైంది. సమాచారం అందుకున్న పోలీసులు నల్లూరి అపార్ట్మెంట్కు చేరుకుని దొంగలు పగలగొట్టేందుకు ప్రయత్నించిన ఇళ్ల తలుపులను పరిశీలించారు. అనంతరం అపార్ట్మెంట్ వాసులతో మాట్లాడి దర్యాప్తు ప్రారంభించారు. కాగా ఈ దొంగల ముఠా దోపిడీకి సంబంధించిన దృశ్యాలు అపార్ట్మెంట్లో ఉండే సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. వీటిని చూస్తుంటే మొత్తం ఐదుగురు అగంతకులు ముసుగులు ధరించి మారణాయుధాలతో అపార్ట్మెంట్లోకి వచ్చారని తెలుస్తోంది. వీరి వేషధారణ, ఆయుధాలను చూసి నగరంలోకి చెడ్డీ గ్యాంగ్ ప్రవేశించిందేమోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. కాగా సోమవారం విజయవాడలో కూడా ఇలాంటి దోపిడీ ఒకటి జరిగింది. కొందరు దోపిడీ దొంగలు చెనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్ వద్దగల అపార్ట్ మెంట్లోకి ప్రవేశించి మొదటి అంతస్తులోని ఓ ఇంట్లో తలుపు పగలగొట్టి బంగారంతో పాటు నగదును దోచుకున్నారు. దీనికి సంబంధించిన దృశ్యాలు కూడా సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి.

# 50 రూపాయిలకు పాత పేపర్ల ధర

గుంటూరు, డిసెంబర్ 2, (న్యూస్ పల్స్)పాత న్యూస్ పేపరే అంటూ పారేయకండి.. దానికి విలువ చాలానే ఉంది.. ఒకప్పుడు కేజీ రూ.10కి కూడా అమ్ముడు పోని.. పాత న్యూస్ పేపర్ ఇప్పుడు ఎంతనుకుంటున్నారు.. అక్షరాల యాభై రూపాయలు.. ఎందుకు అంత రేటంటారా.. గుంటూరులో అంతే అంతే అంటున్నారు వ్యాపారస్థులు. కార్పొరేషన్ పాలకవర్గం తీసుకున్న నిర్ణయంతో పాత న్యూస్ పేపర్లకు విపరీతమైన గిరాకీ ఏర్పడింది. దీంతో పాత పేపర్ల ధరలు అమాంతం పెరిగినట్లు వ్యాపారస్థులు పేర్కొంటున్నారు. గతంలో కేజీ పది పదిహేను రూపాయలున్న ధర ఇప్పుడు ఏకంగా మూడు రెట్లు పెరిగి యాభై రూపాయలకు చేరుకుంది. కార్పోరేషన్ ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వినియోగంపై నిషేధం విధించింది. నిషేధం విధించడమే కాకుండా పక్కగా అమలు చేస్తుంది. ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు తయారు చేస్తే 50 వేల రూపాయలు, రిటైల్ గా విక్రయిస్తే 2,500 నుంచి 15 వేల రూపాయలు, క్యారీ చేస్తే 250 నుంచి 500 రూపాయలు ఫైన్ విధిస్తుంది.అంతేకాకుండా కార్పోరేషన్ పరిధిలో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కచ్చితంగా అమలు చేస్తోంది. దీంతో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వాడకం తగ్గిపోయింది. దీనికి ప్రత్యామ్నాయంగా చిరు వ్యాపారులంతా పాత పేపర్లనే వినియోగిస్తానన్నారు. అరటి పళ్ళు, జామ కాయలతో పాటు ఇతర పండ్లు విక్రయించే వారంతా పేపర్లు, పేపర్ కవర్స్ వినియోగిస్తున్నారు. దీంతో ఒక్కసారిగా పాత న్యూస్ పేపర్ల ధరలు పెరిగిపోయాయి. దీంతో వాటిని సేకరించే వారి సంఖ్య పెరిగింది. అయితే.. ఒకప్పుడు పాత న్యూస్ పేపర్లను ఎవరూ పట్టించుకునే వారు కాదని.. ఇప్పుడు గుంటూరులో వాటికి భారీ గిరాకీ ఉందని పేర్కొంటున్నారు. దీంతో వ్యాపారస్థులు ఇతర ప్రాంతాల నుంచి తక్కువ ధరలకు దిగుమతి చేసుకుంటున్నారని పేర్కొంటున్నారు.

# భీమవరానికి వరాల జల్లు

ఏలూరు, డిసెంబర్ 2, (న్యూస్ పల్స్)హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక నిర్ణయాలు తీసుకున్నారు. చాలా మందికి పదవులు ఇచ్చారు. ఇతర పార్టీల నుంచి అనేక మంది నేతలకు కండువా కప్పేశారు. అయినా అక్కడ టీఆర్ఎస్ కు విజయం లభించలేదు. హుజూరాబాద్ ఉప ఎన్నిక ఈటల రాజేందర్ కు ఇబ్బంది కలిగి ఉండవచ్చు కాని, ఎంతో మంది నేతలకు పదవులు దక్కేలా చేసింది. అయినా అక్కడ టీఆర్ఎస్ జెండా ఎగరలేదు. ఇప్పుడు జగన్ కూడా హుజూరాబాద్ లా ఏపీలో మరో నియోజకవర్గాన్ని ఎంచుకున్నట్లే కనపడుతుంది. భీమవరం నియోజకవర్గంలో వారికి పదవులు ఇస్తుండటం ఏపీలో హుజూరాబాద్ ఉప ఎన్నిక టాక్ ఆఫ్ ది పార్టీగా మారింది. ఇప్పటికే భీమవరం నియోజకవర్గంలో అనేక మందికి పదవులు జగన్ ఇచ్చారు. దీనికి కారణాలు ఇక్కడ రెండు కన్పిస్తున్నాయి. ఒకటి మరోసారి అక్కడి నుంచి పవన్ కల్యాణ్ పోటీ చేస్తారని ప్రచారం జరుగుతుండటం, మరో కారణం వచ్చే ఎంపీ ఎన్నికల్లో రఘురామ కృష్ణ రాజును ఓడించాల్సి ఉండటం.ఈ రెండు కారణాలతోనే అక్కడి నేతలకు జగన్ ప్రయారిటీ ఇస్తున్నారంటున్నారు. నరసాపురం పార్లమెంటు నియోజకవర్గంలో నరసాపురం, భీమవరం నియోజకవర్గాల్లోనే క్షత్రియ ఓటు బ్యాంకు ఎక్కువగా ఉంది. అదే సమయంలో మిగిలిన నియోజకవర్గాల్లో కాపు సామాజికవర్గం కూడా బలంగా ఉంది. ఇక్కడ పవన్ కల్యాణ్ , రఘురామ కృష్ణరాజును వచ్చే ఎన్నికల్లో నిలువరించాలంటే బీసీ, ఎస్సీ, ఎస్టీలతో పాటు క్షత్రియ సామాజికవర్గాన్ని కూడా ఆకట్టుకోవాలని జగన్ ప్రయత్నిస్తున్నట్లే కనపడుతుంది. ఇప్పటికే భీమవరం నియోజకవర్గానికి చెందిన మోషేన్ రాజును శాసనమండలి ఛైర్మన్ గా నియమించారు. క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ గా పాతపాటి సర్రాజును, జడ్పీ ఛైర్మన్ గా కవురు శ్రీనివాస్, డీసీసీబీ ఛైర్మన్ గా పీవీఎల్ నరసింహరాజు, డీఎస్ఎంఎస్ ఛై?మగా వెంకటస్వామిలను జగన్ నియమించడం వెనక వచ్చే ఎన్నికల్లో పవన్ కల్యాణ్, రఘురామ కృష్ణరాజుకు చెక్ పెట్టడానికేనంటున్నారు. దీంతో పాటు గ్రంధి శ్రీనివాస్ కు కూడా మంత్రి వర్గంలో స్థానం దొరికే అవకాశముందని చెబుతున్నారు. మరి భీమవరం మరో హుజూరాబాద్ లా మారదన్న గ్యారంటీ ఏమీలేదన్న కామెంట్స్ వైసీపీ నుంచే విన్పిస్తున్నాయి.

# భోజనాలు బంద్

### ఏరియా ఆసుపత్రిలో భోజనాలు నిలుపుదల

అమలాపురం ఏరియా ఆసుపత్రిలో రోగులకు అందించే ఆహార సదుపాయాలను కాంట్రాక్టర్లు నిలిపివేసారు. అమలాపురం ఏరియా ఆసుపత్రితో పాటు జిల్లా వ్యాప్తంగా పలు ఆసుపత్రుల్లో ఫుడ్ కాంట్రాక్టర్లకు లక్షలాది రూపాయిల మేర బిల్లులను వైద్య ఆరోగ్య శాఖ చెల్లించాల్సి ఉంది. విసుగు చెంది ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ లకు ముందస్తునోటీసు అందించి గడువు తీరిన తరువాత ఆసుపత్రిలోని రోగులకు ఆహార సదుపాయం నిలిపివేశారు. అమలాపురంలో ఉన్న వంద పడకల ఏరియా ఆసుపత్రిలో వివిద రకాల రోగులకు ఉదయం, సాయంత్రం బోజన సదుపాయం కల్పించేవారు. గత 19 నెలలుగా బిల్లులు చెల్లించడంలేదు. ఇప్పటికే విషయాన్ని కాంట్రాక్టర్లు అధికారులతో పాటు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఆళ్ళ నాని దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి పినిపే విశ్వరూప్ ప్రాతినిధ్యం వహించే అమలాపురం ఏరియా ఆసుపత్రిలో రోగులకు భోజన వసతులు నిలిపి వేయడంపై అటు రోగులు,ఇటు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అమలాపురం పరియా ఆసుపత్రిలో సుమారు రూ.12 లక్షల మేర బిల్లు పెన్డింగ్ లో ఉన్నాయని నిర్వాహకుడుచెబుతున్నాడు. ముందస్తుగా సూపరింటెండెంట్ కు నోటీసు ఇచ్చామని, అనివార్య పరిస్థితుల్లో నిలుపుదల చేయాల్సి వచ్చిందంటూనన్నారు. ఆకస్మికంగా మధ్యాహ్న భోజనాన్ని నిలిపివేయడంతో రోగులు ఇబ్బందులు పడ్డారు.

## ముత్యపుపందిరి వాహనంపై ఆదిలక్ష్మి దేవి అలంకారంలో శ్రీ అలమేలుమంగ

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో మూడో రోజైన గురువారం ఉదయం ముత్యపుపందిరి వాహనంపై ఆదిలక్ష్మి దేవి అలంకారంలో శంఖుచక్రాలతో అమ్మవారు భక్తులకు అభయమిచ్చారు. కోవిడ్-19 నేపథ్యంలో ఆలయం వద్దగల వాహన మండపంలో ఉదయం 8 నుండి 9 గంటల వరకు అమ్మవారి వాహనసేవ ఏకాంతంగా జరిగింది. ముద్దులొలికించే ముత్యాలు అలిమేలుమంగకు ప్రీతిపాత్రమైనవి. స్వాతికార్తెలో వాన చినుకులు సాగరంలోని ముత్యపుచిప్పల్లో పడి మేలుముత్యంగా రూపొందుతాయని, ఏనుగుల కుంభస్థలాల్లో ఉంటాయని, తామ్రనదీతీరంలో లభిస్తాయని అంటారు. అటువంటి ముత్యాలను అమ్మవారి నవ్వులకు, చూపులకు, మాటలకు, సిగ్గులకు ప్రతీకలుగా అన్నమయ్య తన కీర్తనల్లో తెలియజేశారు. తెల్లని చల్లని ముత్యపు పందిరిపై ఊరేగుతున్న అలమేలుమంగను సేవించిన భక్తులకు తాపత్రయాలు తొలిగి, కైవల్యం ఫలంగా చేకూరుతుంది.

# యనమల కిం కర్తవ్యం



కాకినాడ, డిసెంబర్ 2, (న్యూస్ పల్స్)ఆయన టీడీపీలో సీనియర్. అలాంటి నాయకుడి కుటుంబ రాజకీయ భవిష్యత్.. గందరగోళంలో పడిందా? ఆరుసార్లు గెలిచిన నాయకుడు.. ఒక్క ఓటమితో పక్కకెళ్లిపోయారు. ఆయన స్థానంలో బరిలో దిగిన తమ్ముడికీ వరస ఓటములే. దీంతో ఆ కుటుంబం పక్క నియోజకవర్గంపై కన్నేసినట్టు జోరుగా చర్చ జరుగుతోంది. ఇంతకీ ఎవరా నాయకులు? ఏమా కథా?టీడీపీలో కీలకంగా వ్యవహరించే మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు.. ఎన్నికల్లో పోటీ చేసి దశాబ్దంన్నరపైనే అయింది. 1983 నుంచి తూర్పుగోదావరి జిల్లా తునిలో ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు యనమల. 2009లో ఎదురైన ఓటమి.. ఆయన్ని ప్రత్యేక్ష ఎన్నికలకు దూరం చేసింది. అక్కడి నుంచి యనమల రామకృష్ణుడు తమ్ముడు కృష్ణుడు తునిలో పోటీ చేసినా కలిసి రాలేదు. రెండుసార్లూ వైసీపీ నుంచి దాడిశెట్టి రాజా ఎమ్మెల్యేగా గెలిచారు. వరస ఓటములతో ఇక తుని సురక్షితం కాదనే అంచనాకు వచ్చిందట యనమల కుటుంబం. అదే ఇప్పుడు పార్టీలోనూ.. స్థానికంగానూ చర్చగా మారింది.ప్రస్తుత పరిస్థితుల్లో తునిలో మళ్లీ పట్టుసాధించడం ఇక సాధ్యం కాదనే అంచనాకు వచ్చిందట యనమల కుటుంబం. అందుకే తునికి సమీపంలోని ప్రత్తిపాడు నియోజకవర్గంపై కన్నేసిందట. కాపు సామాజికవర్గం ఓటర్లు ఉండే ప్రత్తిపాడులో యాదవ సామాజికవర్గం ఓటర్లు కూడా ఘణనీయంగానే ఉన్నారు. రౌతులపూడి, శంఖవరం మండలాల్లో యనమల కుటుంబీకులు కూడా ఉంటున్నారు. ఇక్కడ ఇతర బీసీ వర్గాలు కలిసి వస్తే ఫలితం అనుకూలంగా ఉంటుందని లెక్కలేస్తున్నారట యనమల అండ్ కో. వాస్తవానికి గడిచిన ఎన్నికల్లోనే ఈ అలోచన వచ్చినప్పటికీ మూడోసారి కూడా తునిలో పోటీ చేసి చేతులు కాల్చుకుంది మాజీ మంత్రి కుటుంబం.ప్రత్తిపాడులో ప్రస్తుతం వైసీపీ నుంచి గెలిచిన పర్వత పూర్ణ చంద్రప్రసాద్ ఎమ్మెల్యేగా ఉన్నారు. సొంత మండలం శంఖవరంతోపాటు ఏలేశ్వరంలోనూ ఎమ్మెల్యేకు గట్టిపట్టుంది. దాంతో ఆయన్ని ఢీకొట్టడం టీడీపీ సవాలే అన్నది పార్టీ వర్గాల వాదన. గత ఎన్నికల్లో పోటీ చేసిన వరుపుల రాజా వ్యవహారం ఊగిసలాటలో ఉంది. ఎన్నికల ఫలితాలు రాగానే టీడీపీకి గుడ్‌బై చెప్పారు. ఇటీవలే యాక్టివ్ అయ్యారు. పార్టీ కార్యక్రమాలు చురుకుగా నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ యనమల కుటుంబం ప్రత్తిపాడుపై గట్టిగా పట్టుబడితే అధినేత ఆలోచించే అవకాశం ఉందని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి.యనమల కుటుంబం తునిని వీడితే ఆ నియోజకవర్గం రాజకీయాల్లోనూ కీలక మార్పులు జరిగే అవకాశం ఉంది. మొదటి నుంచి తుని పట్టణంలో పెద్దగా పట్టు లేకపోయినా తొండంగి.. తుని రూరల్‌లో ఉన్న అనుకూలతతో యనమల రామకృష్ణుడు గట్టెక్కేవారు. కోటనందూరులో టీడీపీకి ఎదురు దెబ్బలు తగలడంతో యనమల హవాకి అడ్డుకట్ట పడింది. ఇప్పుడు యనమల తర్వాత ఎవరు? పట్టం కట్టేదెవరికి అనేది టీడీపీలో ఆసక్తి రేకెత్తిస్తోంది. మరి.. ఈ గజిబిజి గందరగోళం నుంచి యనమల కుటుంబం ఎలా బయటపడుతుందో చూడాలి.

# నష్ట పరిహారం అంచనా కోసం యాప్

విజయవాడ, డిసెంబర్ 2, (న్యూస్ పల్స్)పంట నష్ట పరిహారానికి అర్హత పొందిన రైతుల పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేయబోమని ప్రభుత్వం కొత్త నిబంధన తీసుకొచ్చింది. అందుకు పక్కాగా సాంకేతిక పరిజ్ఞానాన్ని రూపొందించింది. నష్ట పరిహారం నమోదుకు ప్రత్యేకంగా తయారు చేసిన యాప్‌లను క్షేత్ర స్థాయిలో వినియోగిస్తోంది. ఇప్పటికే ఇ-క్రాప్ బుకింగ్‌ను ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల కొనుగోళ్లు, బీమాకు తప్పనిసరి చేయడంతో రైతులు, ముఖ్యంగా కౌలు రైతులు ప్రభుత్వ అరకొర సహాయానికీ దూరమవుతుండగా, తాజాగా విపత్తు పరిహారాన్ని పంటల కొనుగోళ్లతో లింక్ పెట్టడంతో రైతాంగం మరింత ఆందోళన చెందుతున్నారు. ఇటీవలి వర్షాలు, వరదలకు పలు జిల్లాల్లో లక్షల ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. ప్రభుత్వ సహాయం కోసం బాధిత రైతాంగం ఆశగా ఎదురు చూస్తోంది. సర్కారు ఆదేశాల మేరకు నష్టం అంచనాలకు గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల (ఆర్‌బికె) సిబ్బంది సమాయత్తమయ్యారు.ఎన్యూమరేషన్ బృందాలు గ్రామాల్లో పంట నష్టాలపై చేస్తున్న ప్రచారంలో కొత్త నిబంధన ముందుకొచ్చింది. 33 శాతం, అంతకంటే ఎక్కువ పంట నష్టం సంభవిస్తే ఇన్‌పుట్ సబ్సిడీ వస్తుందన్న కండీషన్ ఉన్నదే. వర్షాల కారణంగా దిగుబడిలో నష్టాన్ని లెక్కిస్తారు. ఆ ఏరియాలో ఇంత దిగుబడి వస్తుందని ముందస్తుగా వేసిన అంచనాల ప్రాతిపదికన నష్టాన్ని లెక్కిస్తారు. కాగా 33 శాతానికిపైన పంట నష్టం సంభవించిందంటూ ఇన్‌పుట్ సబ్సిడీ జాబితాలో రైతు పేరు ఎక్కితే, అంచనా వేసిన మొత్తం దిగుబడిలో 33 శాతాన్ని రికార్డుల్లో తగ్గిస్తారు. సదరు రైతు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)కు పంటను అమ్ముకోదలిస్తే 67 శాతం పంటనే కొనుగోలు చేస్తారు. 33 శాతాన్ని కొనుగోలు చేయరు. అందుకు సిద్ధపడితేనే ఇన్‌పుట్ సబ్సిడీకి పేర్లు నమోదు చేస్తామని ప్రభుత్వం ప్రచారం చేస్తోంది. ఉదాహరణకు ఫలాన ఏరియాలో ఎకరానికి వరి ధాన్యం 30 బస్తాల దిగుబడి వస్తుందని అంచనా వేసినట్లయితే, అక్కడ ఇన్‌పుట్ సబ్సిడీ కోసం 33 శాతం పంట నష్టం జరిగిందని ధృవీకరిస్తే, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలైన ఆర్‌బికెలలో 10 బస్తాలను (33 శాతం) కొనుగోలు చేయరు. కేవలం 20 బస్తాలనే కొంటారు.ఈ అంశంపై చాలా చోట్ల వివిధ స్థాయిల్లోని వ్యవసాయ సలహా మండళ్ల సమావేశాల్లో, మండల పరిషత్ సమావేశాల్లో అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. రైతుల నుండి ప్రజాప్రతినిధుల నుండి ఈ నిబంధనపై చాలా చోట్ల వ్యతిరేకత వ్యక్తమవుతోంది. వర్షాలకు ఐదారు జిల్లాల్లో వరి పంటకు భారీగా నష్టం జరిగిందని ప్రభుత్వ నివేదికలే చెబుతున్నాయి. నీటిలో వరి కంకులు తేలుతున్నాయి. నేలమట్టం అయ్యాయి. కోసిన పంట తడిచిపోయింది. రంగు మారింది. మొలకలొస్తున్నాయి. ఇలాంటి విపత్కర సమయాల్లో ప్రభుత్వం నాణ్యతా ప్రమాణాలను సడలించి రంగు మారిన, డ్యామేజి అయిన ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సి ఉంది. ఆ పని చేయకుండా, కేవలం దిగుబడి అంచనాలను ప్రమాణికంగా తీసుకొని, నష్టాలను ధృవీకరించి, ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తామన్న పేరుతో రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేసేది లేదనడంపై వరద ప్రాంత రైతులు ఆందోళన చెందుతున్నారు.

# ఎకరా మిర్చి పంటకు 75 వేలు పరిహారం ఇవ్వాలి

అనంతపురం తుఫాను ప్రభావంతో మిర్చి పంట సా గుచేసిన రైతులు తీవ్రంగా నష్టపోయా రని, ఎకరాకు 75 వేలు ప్రకారం ప్రభు త్వం ఆర్థిక సహాయం చేయాలని మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు డిమాండ్ చేశారు.అనంతపురం జిల్లా రాయదు ర్గం మండల పరిధిలోని ఆవులదట్ల గ్రామంలో రైతులు సాగు చేసిన మిరప పంటను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అ నంతపురం జిల్లాలో భారీ వర్షాల వల్ల మిర్చి పంట పూర్తిగా దెబ్బతినడంతో రైతులు కోట్లాది రూపాయలు పంట పెట్టుబడులు నష్టపోయారన్నారు. వేరుశెనగ, వరి, పప్పు శెనగ, పత్తి పంటలతో పోల్చుకుంటే మిరప పంట కు పెట్టుబడి ఎక్కువన్నారు.మిరప పంటకు ఎకరాకు 1.20 నుండి 1.50 లక్షల వరకు రైతులు పెట్టుబడిగా పెట్టారన్నారు. పంట చేతికొచ్చే సమ యానికి తామర పురుగు పట్టడం, భారీ వర్షాల వల్ల పంట కుళ్లిపోవడం వల్ల రైతులు కోలుకోలేని దెబ్బతిన్నా రని ఆవేదన వ్యక్తం చేశారు.రైతు సింగయ్య చౌదరి తన ఐదు ఎకరాల పొలంలో మిరప పంట పెట్టడానికి దాదాపు 7.50 లక్షలమేర ఖర్చు చేసి నష్టపోయానని బాధను వ్యక్తం చేశారు. అధిక వర్షాల వల్ల నష్టపోయిన పంట పొలలాలను పరిశీలించడానికి ఇంతవ రకు ప్రభుత్వ అధికారులు గాని, ప్రజా ప్రతినిధులు గాని ఎవరూ రాలేదని పలువురు రైతులు ఆయన దష్టికి తీసుకొచ్చారు.రైతు పక్షపాత ప్రభుత్వ మని ప్రగల్భాలు పలుకుతున్న వైసీపీ నాయకులు, రైతులను ఆదుకోవడా నికి ఎందుకు ముందుకు రావడం లేదని మాజీమంత్రి మండిపడ్డారు.

# జంగిడి వలస గ్రామంలో తెలుగుదేశం పార్టీ గౌరవ సభ

విశాఖపట్నం డిసెంబర్ 2, (న్యూస్ పల్స్)డుంబ్రిగుడ మండలంలోని కురిడి పంచాయతీ పరిధిలోని జంగిడి వలస గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గౌరవ సభ నిర్వహించారు ఈ సందర్భంగా అసెంబ్లీలో చంద్రబాబు నాయుడు గారికి అసభ్యకరంగా మాట్లాడిన సంఘటన గురించి మండల అధ్యక్షుడు టి సుబ్బారావు వివరించారు అరకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ కోశాధికారి వంతాల నాగేశ్వరావు మాట్లాడుతూ వన్ టైం సెటిల్ మెంట్ పట్టా పేరుతో గిరిజనులకు డబ్బులు వసూలు చేయడం సిగ్గుచేటని చెప్పారు అరకు పార్లమెంటు టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి ఎం స్వామి మాట్లాడుతూ నిత్యావసర వస్తువులు ధరలు పెరగడంతో సామాన్య ప్రజలు జీవించడానికి కష్టంగా ఉందని తెలిపారు మాజీ ఎంపీపీ కె దనే రావు మాట్లాడుతూ ఇంట్లో ఎవరికైనా ఉద్యోగం గాని పది ఎకరాల భూమి దివ్య చక్ర వాహనాలు ఉన్న పింఛను తొలగించడం బాధాకరమన్నారు ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు కమిడి భాస్కర్ రావు మండల తెలుగు గిరిజన విభాగం అధ్యక్షుడు జి ప్రసాద్ తెలుగు యువత అధ్యక్షుడు కె రవి యువత నాయకులు వి చంటి సురేష్ ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

# చేసేదీ ప్రభుత్వ ఉద్యోగం ప్రాక్టీస్ మాత్రం ప్రైవేటు

పిలేరు ప్రభుత్వ డాక్టర్లు ప్రభుత్వ అయి ఉండి ప్రైవేటుగా ఆస్పత్రి నిర్వహించడమే కాకుండా అనుమతి లేకుండా కరోనా రోగులకు చికిత్స చేయడమే కాకుండా వారితో వేలాది రూపాయలు వసూలు చేస్తూ చికిత్స మధ్యలో వారిని వదిలేయడమే కాకుండా తన మీద స్పందనలో వచ్చిన ఫిర్యాదు పై ఎంక్వయిరీ క్లోజ్ చేయించాడు. బాధితులు మరోసారి కలెక్టర్ దగ్గరికి వెళ్లి ఫిర్యాదు చేయడంతో డాక్టర్ నిర్వాకం వెలుగులోకి వచ్చింది అయితే ఆ డాక్టర్ కు సహకరించిన వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఎవరు.పీలేరు మండలం వేముల బయలు పంచాయతీకి జనం పల్లి కి చెందిన చంద్రశేఖర్, హరిత అనే ఆమెను మూడు నెలల కిందట లక్ష్మి హాస్పిటల్ నందు జ్వరం రావడంతో రెండు రోజులు జాయిన్ చేయించగా సిటి స్కాన్ చేయించి నిర్ధారించిన డాక్టర్ రామాంజనేయులు వారి వద్ద నుండి రోజుకు 15 వేల చొప్పున తీసుకుంటూ బ్లాక్ ఫంగస్ కంటి చూపు పోవడం తో నిలదీసి అడిగినా భర్తను మా నుంచి కాదు తిరుపతి సీన్స్ కి తీసుకెళ్ళి సమాధానం ఇవ్వడంతో అప్పటికే 80 వేల రూపాయలు ఖర్చు పెట్టిన చంద్రశేఖర్ హుటాహుటిన బెంగళూరు ఆసుపత్రికి తీసుకు వెళ్ళడంతో ఆమెకి కన్ను పూర్తిగా సర్జరీ చేయాలని బెంగళూరులోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ వారు నిర్ధారించారు ఈ విషయం ముందుగానే చెప్పకుండా బాధితుల నుండి సొమ్మును దోచుకుని మీ నుంచి అయినది చేసుకోమని సమాధానం ఇచ్చిన డాక్టర్ ఇతను ఒక ప్రభుత్వ ఉద్యోగి గా పనిచేస్తున్న మరల ప్రైవేట్ హాస్పిటల్ నిర్వహించడం పై పలువురు ఆగ్రహం చెందారు ఈ విషయంపై నవంబర్ ఒకటో తేదీన స్పందనలు బాధితులు కంప్లైంట్ చేయడంతో ఎటువంటి విచారణ లేకుండా డాక్టర్ కు సంబంధం లేదని నివేదిక ఇచ్చారు. దీంతో బాధితులు మరోసారి 30వ తేదీ కంప్లైంట్ చేయడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు అడిషనల్ డిఎంఅండ్ హెచ్ ఓ లక్ష్మీ హాస్పిటల్ నందు డాక్టర్ రామాంజనేయులు పై విచారణ జరిపి కలెక్టర్కు నివేదిక పంపారు ఈ విషయంపై బాధితులు తమకు న్యాయం జరిపి ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నారు. .

# కాంగ్రెస్‌ను దెబ్బతీసేందుకు ఒక్కటైన మోదీ, దీదీ : అధీర్ రంజన్



న్యూఢిల్లీ : కాంగ్రెస్ పార్టీని నిర్వీర్యం చేసేందుకే ప్రధాని నరేంద్ర మోదీ, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఒకే పాట పాడుతున్నారని లోక్‌సభలో విపక్ష నేత అధీర్ రంజన్ చౌధరి ఆరోపించారు. దేశంలో ఇప్పుడు యూపీఏ లేదని కాంగ్రెస్, రాహుల్ గాంధీలపై మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలను ఆయన తోసిపుచ్చారు.తమ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసేందుకు మోదీ, దీదీ కలిసి పనిచేస్తున్నారని ఆరోపించారు. దీదీ, బీజేపీ మధ్య సంబంధాలు పాతవేనని, ఇప్పుడు తనతో పాటు, పార్టీని, తన మేనల్లుడు అభిషేక్ బెనర్జీని కాపాడుకునేందుకు కాషాయ పార్టీతో మమతా బెనర్జీ లోపాయికారీగా జట్టు కడుతున్నారని అధీర్ దుయ్యబట్టారు.కాగా ప్రాంతీయ పార్టీలు ఏకమైతే బీజేపీని నిలువరించడం సులభమేనని, కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని యూపీఏ ఇప్పుడు లేదని మహారాష్ట్రలో శివసేన, ఎన్సీపీ నేతలతో భేటీ నేపథ్యంలో మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలో కలకలం రేపాయి. బెంగాల్‌లో కాంగ్రెస్ పార్టీ పోటీచేసిందని, తాము గోవా ఎన్నికల బరిలో దిగితే తప్పేంటని దీదీ కాంగ్రెస్‌ను నిలదీశారు.

# చేతబడి నెపంతో ఘర్షణ?ఇద్దరు మృతి

విశాఖపట్నం విశాఖ ఏజెన్సీలో దారుణం చోటు చేసుకుంది. చేతబడి నెపంతో రెండు కుటుంబాలు మధ్య జరిగిన ఘర్షణలో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయా రు. మరి కొంతమంది తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చేరారు. అనంతగిరి మండలం టోకూరు పంచాయితీ బక్మర్ వలస గ్రామంలో ఘటన జరిగింది. గ్రా మంలో కిల్లో కోమటి అనే గిరిజనుడుని హత్య చేశారు ప్రత్యార్థి సుబ్బారావు కుటుంబం. కత్తితో పొడిచి చంపేసారు. దింతో ఆగ్రహంతో ఉ గిపోయిన బాదిత కుటుంబం.. సుబ్బారావు కుటుంబంపై తిరుగుబాటు చేసింది. ఆయుధాలతో ఇరువర్గాలు దాడులు చేసుకున్నారు.ఈ ఘటనల్లో ప్రత్యార్థి సుబ్బారావు కు తీవ్రగాయాలాయ్యాయి. ఆసుపత్రికి తరలించగా సుబ్బారావు మృతి చెందా డు. ఇక తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు కోమటి కొడు కులు భగవాన్, బలరాం.అయితే.. దాడికి పాల్పడిన సుబ్బారావు కొడుకు డొంబు పారిపోవడంతో అతని ఇంటిని ధ్వంసం చేశారు స్థానికులు. రంగంలోకి దిగిన పోలీసులు పరిస్థితిని అదుపులో కి తెచ్చారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తు న్నారు. ఇరు కుటుంబాలకు చెందిన పలువురుపై కేసు నమోదు చేసిన పోలీ సులు.. వారిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# కుటుంబం లేని వారికి జనం గోడు పట్టదు : అఖిలేష్ యాదవ్

లక్నో : యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్‌పై ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ గురువారం మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. కుటుంబం ఉన్న వ్యక్తే కుటుంబ సభ్యులందరి బాధనూ అర్ధం చేసుకోగలడని పరోక్షంగా యోగిని దుయ్యబట్టారు. కుటుంబం లేని వ్యక్తులు ప్రజల బాధను అనుభవించలేరని, అర్ధం చేసుకోలేరని అఖిలేష్ అన్నారు.వారసత్వ రాజకీయాలంటూ తనపై యోగి చేసిన విమర్శలను అఖిలేష్ తిప్పికొడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. లలిత్‌పూర్‌లో జరిగిన ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ అఖిలేష్ యోగి ఆదిత్యానాథ్ లక్ష్యంగా విరుచుకుపడ్డారు. అఖిలేష్ యాదవ్ గతంలోనూ యోగిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు.మహోబాలో సమాజ్‌వాదీ విజయ్ యాత్ర సందర్భంగా మాట్లాడుతూ పరోక్షంగా యోగిని ఉద్దేశించి హుక్కా పీల్చే వారికి జనం బాధలు పట్టవని, నిజంగా వారికి ప్రజల కష్టాలు తెలిస్తే గత నాలుగున్నరేండ్లలో ప్రజలకు ఎంతోకొంత మేలు చేసి ఉండేవారని అన్నారు. అఖిలేష్ వ్యాఖ్యలపై రాష్ట్రంలోని సాధువులు మండిపడ్డారు. అఖిలేష్ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మరణం

విశాఖపట్నం విశాఖ లో విషాదం నెలకొంది. ద్వారకా బస్ స్టేషన్ సమీపంలో వున్న ఫ్లై ఓవర్ బ్రిడ్జి క్రింద రోడ్ ప్రమాదం సంభవించింది. విశాఖ పట్నం నుంచి శ్రీకాకుళం వెళ్లుతున్న ఆర్టీసీ బస్సు టు వీలర్ ని ఢీ కొనడంతో బండి పై ప్రయాణం చేస్తున్న వ్యక్తి అక్కడకి అక్కడే మృతి చెందాడు. మృతుడు అయ్యప్ప స్వామి మాలలో వున్నాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృత దేహాన్ని కేజీహెచ్ మార్చ్యురీ కి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్ ని అదుపు లోకి తీసుకొని బస్సు ని స్టేషన్ కి తరలించారు. మృతుని వివరాలు తెలియాల్సి ఉంది

# గ్రామ పంచాయతీల నిధులు మళ్లింపు

## సర్పంచుల అందోళన

రాజోలుడిసెంబర్ 2, (న్యూస్ పల్స్) గ్రామ పంచాయతీల నిధుల మళ్లింపు పై సర్పంచులు ఆందోళన రోజు రోజుకూ ఉధృతమవుతోంది. 14 వ ఆర్థిక సంఘం నిధులను కరెంటు బిల్లులు పేరిట జమ చేసుకోగా, 15 వ ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల నుంచి మళ్లించడం పట్ల గ్రామ సర్పంచులు ప్రభుత్వం పై మండిపడుతున్నారు. గ్రామాలలో పారిశుద్ధ్యం, తాగునీటి కుళాయిలు, వంటి ప్రధాన సమస్యలతో పాటు ఇతరత్రా సమస్యలను కూడా పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు కేటాయించిన నిధులను మళ్లించికుపోవడం దురదృష్టకరమైన సంఘటన అని సర్పంచులు నిరసిస్తున్నారు. గురువారం తూర్పుగోదావరి జిల్లా మలికిపురం మండల గ్రామ సర్పంచులు మలికిపురం సెంటర్ లో జాతీయ నాయకుల విగ్రహాల వద్ద నిరసన దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పొందు పరచబడిన విధంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆర్థిక సంఘం నుండి నిధులు వస్తే ఆ నిధులను గ్రామ సర్పంచ్ ల ప్రమేయం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం మళ్ళించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. గ్రామ పంచాయతీల నుండి మళ్లించిన 15వ ఆర్థిక సంఘం నిధులను తక్షణమే తిరిగి జమ చేయాలని సర్పంచులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బాలుడి ఆత్మహత్య

అనంతపురం డిసెంబర్ 2, (న్యూస్ పల్స్)అనంతపురం జిల్లా ఉరవకొండ పట్టణంలోని సాయినగర్ లో సోమశేఖర్ (15) అనే బాలుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.పోలీసులు తెలిపిన వివరాలు వ్యసనాలకు అలవాటు పడడంతో పద్ధతి మార్చుకోమని కుటుంబ సభ్యులు గట్టిగా చెప్పడంతో దీని జీర్ణించుకోలేక ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఉన్న ఒక్కగానొక్క కొడుకు ఆత్మహత్య చేసుకోవడంతో మృతుని తల్లి బాధ వర్ణనాతీతం మారింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పోస్ట్ మార్టం నిమిత్తం బాలుడు శవాన్ని ఉ రవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఏబీవీపీ అందోళన

నెల్లూరు డిసెంబర్ 2, (న్యూస్ పల్స్) నెల్లూరు నగరంలోని జగన్ కళాశాల వద్ద ఏబీవీపీ కార్యకర్తలు గురువారం బైఠాయించారు. మరో గంటలో డిగ్రీ పరీక్షల పెట్టుకొని కళాశాల యాజమాన్యం విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా నానా ఇబ్బందులు పెడుతుందని ఏబీవీపీ నెల్లూరు నగర కార్యదర్శి సాయికృష్ణ విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టే ప్రయత్నాలను తిప్పికొడతామని హెచ్చరించారు. జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి జగన్స్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు బాలాజీ, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో శిల్పా ప్రకంపనలు

హైదరాబాద్, డిసెంబర్ 2, (న్యూస్ పల్స్ కిట్టీ పార్టీలతో సంపన్న వర్గాలకు చెందిన మహిళలను బుట్టలో వేసుకుని వందల కోట్ల రూపాయలు కాజేసిన శిల్పాచౌదరి ఉదంతం తెలుగు రాష్ట్రాల్లో ప్రకంపనలు రేపుతోంది. ఇంత మందిని ఆమె తన మాటలతో ఎలా బుట్టలో వేసుకుందా అన్నది హాట్‌టాపిక్‌గా మారింది. అయితే వందల కోట్లు కాజేసిన శిల్పాచౌదరి కేవలం రూ.కోటిన్నర వ్యవహారంలో తలెత్తిన విబేధాలతో ఇప్పుడు ఊచలు లెక్కపెడుతుండటం గమనార్హం. దివ్యారెడ్డి అనే మహిళకు రూ.కోటిన్నర ఇవ్వకుండా వేధిస్తున్నందునే ఆమె నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు లోతుగా దర్యాప్తు చేయగా ఆమె గురించి సంచలన విషయాలు బయటపడ్డాయి.శిల్పాచౌదరి ఆ రూ.కోటిన్నర ఇచ్చేస్తే ఆమె మోసాలు బయటపడేవి కావని పోలీసులే చెబుతున్నారంటేనే ఇన్నాళ్లూ ఎంత పకడ్బందీగా తన వ్యవహారాలు సాగించిందో అర్థమవుతోంది. దివ్యారెడ్డి ఫిర్యాదు తర్వాతే శిల్పాచౌదరిపై కేసులు పెరిగాయని, బాధితులు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారని పోలీసులు చెబుతున్నారు. అయితే బాధితులు ఆమెకు ఇచ్చినదంతా బ్లాక్ మనీ కావడంతో లెక్కాపత్రాలు లేవని, అందువల్ల నేరుగా ఫిర్యాదు చేసేందుకు వెనుకాడుతున్నట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ పరిధిలో శిల్ప బాధితులు పోలీస్‌స్టేషన్లకు వరుస కడుతున్నారు. వీరిలో చాలామంది మౌఖికంగా ఫిర్యాదు చేస్తున్నారే తప్ప.. లిఖితపూర్వకంగా కంప్లైంట్ ఇవ్వడానికి వెనకంజ వేస్తున్నారు.అయితే ఇక్కడే శిల్పాచౌదరి చాలా పకడ్బందీగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. బ్లాక్ మనీ కారణంగా బాధితులు పైకి చెప్పుకోలేరన్న ధైర్యంతో ఆమె వారి నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసినట్లు సమాచారం. ఇదే విషయాన్ని పోలీసులు సైతం చెబుతున్నారు.

బ్లాక్ మనీ కావడం వల్లే.. బాధితులు శిల్పపై కేసుకు సిద్ధపడడం లేదని పేర్కొంటున్నారు. ఓ బడా సినీ నిర్మాత కుమార్తె కూడా శిల్పాచౌదరికి రూ.3 కోట్లు ఇచ్చి మోసపోయినట్లు తాజాగా పోలీసులు గుర్తించారు.మరోవైపు శిల్పాచౌదరి హవాలా మార్గంలో రూ. 50 కోట్లు విదేశాలకు మళ్లించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఆ మొత్తాన్ని ఎవరికి పంపారు? అనే కోణంపై దృష్టి సారించారు. శిల్ప దంపతుల మొబైల్ ఫోన్ కాల్‌డేటా ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో మరిన్ని విషయాలు వెలుగులోకి రావాలంటే శిల్పాచౌదరి దంపతులను నాలుగురోజుల కస్టడీకి అప్పగించాలని పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే శిల్పా తరపు న్యాయవాదులు దీనికి కౌంటర్ ఇవ్వడంతో పాటు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు.

# హైదరాబాద్ కు వచ్చేసిన ఒమిక్రాన్

హైదరాబాద్, డిసెంబర్ 2, (న్యూస్ పల్స్)బ్రిటన్ నుంచి హైదరాబాద్?కు వచ్చిన మహిళకు ఒమిక్రాన్ లక్షణాలున్నట్లు గుర్తించామని హెల్త్ డైరెక్టర్ శ్రీనివాస్ రావు తెలిపారు. ఆమె శాంపిల్స్?ను జినోమ్ సీక్వెన్స్?కు పంపించామని చెప్పారు. విదేశాల నుంచి ఇప్పటి వరకు 325 మంది రాగా అందులో ఈ మహిళకు పాజిటివ్ వచ్చిందని.. ఆమెను టీమ్స్ ఆసుపత్రికి తరలించినట్లు వెల్లండించారు. నెగిటివ్ వచ్చిన వారికి వారం రోజుల తరువాత మరోసారి పరీక్షలు నిర్వహిస్తామన్నారు. విదేశాల నుంచి వచ్చిన వారిలో 72 మంది ఏపీకి చెందిన వారు కాగా.. 239 తెలంగాణకు చెందిన వారిగా శ్రీనివాస్ రావు పేర్కొన్నారు.డిసెంబర్ చివరి వరకు వ్యాక్సినేషన్ పూర్తి చేయాలని క్యాబినెట్ సబ్ కమిటీ ఆదేశాలు జారీ చేసిందని గుర్తు చేశారు. తెలంగాణలో గత నాలుగు రోజులుగా కరోనా కేసులు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. 25 దేశాలలో 215 కరోనా ఒమిక్రాన్ కేసులు నమోదు అయ్యా యన్నారు. ఒమిక్రాన్?పై జాగ్రత్తలు తీసుకోవాలని కేంద్రం సూచించిందని తెలిపారు. ఆఫ్రికాలో సరిగ్గా వ్యాక్సిన్ తీసుకోకపోవడం వల్లే కొత్త వెరియంట్ పుట్టుకొంచ్చిందన్నారు.. 47 శాతం మంది రెండో డోస్ తీసుకున్నారని తెలిపారు.డిసెంబర్ చివరి వరకు 100 శాతం వ్యాక్సినేషన్ పూర్తి చేస్తామని చెప్పారు. అందరు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మాస్క్ ధరించకపోతే ఫైన్ వేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. పని ప్రదేశంలో, పబ్లిక్ ప్లేస్?లో మాస్క్ తప్పని సరి లేకపోతే ఫైన్ విధిస్తా?మని హెచ్చరించారు. ఎక్కడికీ వెళ్లినా వ్యాక్సినేషన్ సర్టిఫికెట్ తీసుకెళ్లండని సూచించారు. బయటకు వచ్చే వారికి వ్యాక్సిన్ సర్టిఫికెట్ తప్పనిసరి చేసేలా ప్రభుత్వానికి సూచనలు చేస్తామని చెప్పారు.

## ఘనంగా వి.ఆర్.పి.ఎస్ 14 వ వార్షికోత్సవ వేడుకలు..



ఎమ్మిగనూరు డిసెంబర్ 2, ( విభారె) పట్టణంలో వి.ఆర్.పి.ఎస్ 14వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు..ఈ మేరకు ఎమ్మిగనూరు నగరంలోని వాల్మీకి సర్కిల్ నందు వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి వేడుకలు నిర్వహించారు.ఈ సంధర్బంగా వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి వి.ఆర్.పి.ఎస్ వారు మాట్లాడుతూ వాల్మీకుల సమస్యలపైన గత పదునాలుగు సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్నామని అన్నారు.ఎస్.టీ.రిజర్వేషన్ సాదించేవరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వి.ఆర్.పి.ఎస్ రాష్ట్ర కార్యదర్శి కాశిం నాయుడు,జగ్గాపురం వాల్మీకి నాయకులు నరసరాజు ,వాల్మీకి సీనియర్ నాయకులు బీవీర్ నాయుడు,దొడ్డిమేకల మాజీ సర్పంచ్ రామలింగయ్య,టౌన్ ఉపాధ్యక్షుడు ఉలిగయ్య ,హాలహర్వి శ్రీనివాసులు,విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు సూర్యప్రకాష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దమ్ము ధైర్యం ఉంటే సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలి...

### కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి



ఎమ్మిగనూరు డిసెంబర్ 2, ( విభారె) ఎమ్మిగనూరు పట్టణంలో రానున్న 2024ఎన్నికల్లో టిడిపి పార్టీ అని చంద్రబాబు ప్రభుత్వమని టిడిపి కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దని కోట్ల కుటుంబం చంద్రన్న కు తోడుగా, కార్యకర్తలకు అండగా ఉంటుందని మాజీ కేంద్రమంత్రి వర్యులు ,తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి గారు భరోసా నిచ్చారు. గురువారం ఎమ్మిగనూరు పట్టణంలో ఎస్ బి ఎస్ కాలనీ నందు ×"కోట్ల" క్యాంపు కార్యాలయం ను పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ముందుగా కోట్ల అభిమానులు, టిడిపి కార్య కర్తలుపట్టణశివారునుండిక్యాంపుకార్యాలయం వరకు బైక్ ర్యాలీ తో ఘన స్వాగతం పలికారు.ఎమ్మిగనూరు పట్టణం ముస్లిం మైనా ర్టీలు జిల్లా వక్ఫ్ బోర్డుమాజీడైరెక్టర్అల్తాఫ్ ఆధ్వర్యంలో ముస్లిం సాం( పదాయంగా శాలువా కప్పి గజమాలతో సన్మానించి అభివ ానం చాటుకున్నారు.అనంతరం ×కోట్ల కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ..ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారని దుయ్యబట్టారు. టిడిపి ప్రభుత్వ హయాంలో తాను రాజకీయ మార్పు కోరి జిల్లాను సస్య శ్యామలం చేసేందుకు సాగునీటి ప్రాజెక్టులైన "వేదవతి,గుండ్రేవుల, ఎల్ ఎల్ సి అండర్ గ్రౌండ్ పైప్ లైన్లతో పాటు, ఆర్ డి ఎస్ కుడి కాలువ నిర్మాణం పనులకుతెచ్చిన జి.వో.లపనులను దమ్ము, ధైర్యం ఉంటే చేపట్టాలని సవాల్ విసిరారు.కర్నూలు పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలో ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి టిడిపి విజయానికి కృషి చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మిగనూరు పట్టణ టిడిపి నేతలు ఆర వీటి సుధాకర్ శెట్టి, కదిరికోట ఆదెన్న, ఎన్. సురేష్ కుమార్, జి.అల్తాఫ్, ఉప్పర ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్లు మాచాని శివకుమార్, వెంకటే శ్వరరెడ్డి, మైనార్టీ నాయకులు హాజీ బడేసాబ్, హాజీ మున్నీర్ సాబ్, జబ్బార్, ఘోరాబాషా, ఎమ్మిగనూరు మండలం నాయకులు బనవాసి ఆదినారాయణ రెడ్డి, కందనాతి శ్రీనివాసులు, కె. తిమ్మాపురం కుర్మన్న, అడ్వకేట్ కె.టి. మల్లికార్జున, సోమప్ప,బి.జి. చంద్రన్న పార్లపల్లి పాపారాయుడు,నందవరం మండలం నాయకులు కృష్ణారెడ్డి, పార్వతమ్మ, గోనెగండ్ల సర్పంచ్ హైమావతి, బాబునాయుడు గంజాహళ్లి లక్ష్మన్న, నందవరం మ ండలం నాయకులు ముగతి వీరారెడ్డికనకవీడు ఈరన్న, గంగవరం వీర ుపాక్షిరెడ్డిరాయచోటి సుధాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ అందుబాటులో ఆరోగ్య మాత సేవలు



కడప(డిసెంబర్: 2)( విభారె) : ప్రపంచాన్ని కబళించిన కరోనా మహమ్మారి దాటికి నిలిచిపోయిన దైవిక సేవలు, ఈ నెల నుండి తిరిగి వున ప్రారంభమయ్యాయని, విటిని విశ్వాసులు అందరు ఉపయోగించుకోవాలని ఆరోగ్యమాత పుణ్యక్షేత్ర డైరెక్టర్ ఫాదర్ అబ్రహాం గారు తెలిపారు. ఈ సందర్భంగా ఫాదర్ గారు మాట్లాడుతూ, గత ఏడాది మార్చి నుండి దూరమైన దేవుని దీవెనలు, కుటుంబాల సందర్శన, ప్రార్థన కూడికలు, యాత్రికుల సందర్శన, చర్చిలో బస వివాహ శుభకార్యాలు వివిధ రకాల మొదలైన కార్యక్రమాలు యధా యధా విధిగా జరుగునని ఈ సమాచారం మీచుట్టు ఉన్నవారితో పంచుకోవాలని ఆయన కోరారు.కరోనా ధాటికి, దేవుని సన్నిధికి దూరమై, సాతాను వడికి దగ్గరవుతున్న వేల తప్పిపోయిన కుమారుడు తిరిగి వచ్చినట్టు, ఆగమన కాలంలో క్రీస్తు జయంతి కొరకు ఎదురు చూస్తున్న తరుణంలో, కరోనా మహమ్మారి సంకెళ్ళను తెంచి, క్రీస్తు ప్రభువు సేవక రూపం దాల్చి మన చెంతకు వచ్చాడని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలు పాటిస్తూ, మాస్కులు, శానిటైజర్లు సామాజిక దూరం తప్పనిసరిగా పాటించాలని కోరారు. క్రీస్తు జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.

## అక్రమ మద్యం అమ్ముతున్నారని వార్త విలేఖరి పై కేసు నమోదు

### నిరసన తెలియ చేసిన జర్నలిస్టు జేఏసీ సంఘాలు



ఎమ్మిగనూరు డిసెంబర్ 2, ( విభారె) ఎమ్మిగనూరు పట్టణంలో వార్త విలేఖరి గా పనిచేస్తున్న నాగరాజు కర్ణాటక మద్యం ప్యాకెట్లు అమ్ముతున్నారని పట్టణ సీఐ శ్రీనివాస్ నాయక్ తన సిబ్బందితో రాత్రికి రాత్రి అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగిందన్న విషయం తెలుసుకుని గురువారం ఉదయం 10 గంటలకు పట్టణ పోలీస్ స్టేషన్ కు జర్నలిస్టు జేఏసీ సంఘాల చేరుకొని పట్టణ సి ఐ వాస్తవాలు తెలుసుకొని విచారణ చేసి కేసు నమోదు చేయాలని విన్నవించుకున్నా పట్టించుకోకుండా చట్టపరంగా కేసు నమోదు చేశామని అతనిపై ఎలాంటి రాజకీయ ప్రమేయం లేదని జర్నలిస్టు సంఘాలకు నచ్చజెప్పడంతో స్థానిక పోలీస్ స్టేషన్ నుండి జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో సోమప్ప సర్కిల్ వరకు ర్యాలీగా బయలుదేరి అక్కడ అక్రమ కేసు నమోదు చేసిన సీఐ సస్పెండ్ చేయాలని నిరసన తెలియజేశారు. అనంతరం జర్నలిస్ట్ సంఘాల జేఏసీ నాయకులు శ్రీనివాస నాయుడు, ఫారుక్, దాస్, నరసప్ప, షబ్బీర్, రజాక్, రఘు, ఆల మద్దయ్య గౌడ్ మాట్లాడుతూ పట్టణంలో చిన్న చిన్న కేసులను వారం రోజులు విచారణ చేసి కేసు నమోదు చేస్తున పోలీసులు జర్నలిస్ట్ నాగరాజు పై ఎలాంటి విచారణ చేయకుండా అక్రమ కేసు నమోదు చేయడం సమంజసం కాదని కర్నూల్ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ సభ్యులు కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి జర్నలిస్టు జేఏసీ సంఘాల ధర్నాకు మద్దతు తెలిపి వైయస్సార్ పార్టీ నియంత పాలన కు కాలం చెలే రోజులు దగ్గర పడ్డాయని బాధ్యతగల విలేకరులపై పోలీసులు అక్రమ కేసు సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఉరి వేసుకొని మహిళ మృతి

పగిడ్యాల (డిసెంబర్: 2)( విభారె) పగిడ్యాల మండలం ముచ్చుమర్రి పోలీసు స్టేషన్ పరిధిలోని ప్రాత కోట గ్రామం, బోయ లక్ష్మీదేవి అలియాస్ చిట్టెమ్మ వయసు 45 సంవత్సరాలు. గురువారము ఉదయం సుమారు తొమ్మిదిన్నర గంటలకు తన ఇంట్లో చీర తో ఉరి వేసుకొని చనిపోవడం జరిగింది. ముచ్చుమర్రి ఎస్ఐ నాగార్జున ఈ సందర్భంగా బోయ చిట్టెమ్మ భర్త గత ఆరు సంవత్సరాల క్రిందట అనారోగ్య కారణంగా చనిపోవడం అయినది అప్పటి నుండి కుటుంబ బాధ్యతలు ఈమె చుస్తుందేది ఈమెకు ఇద్దరు కూతుళ్లు ఇద్దరికి వివాహం అయినది, ఇద్దరు కొడుకులు. చిన్న కుమారుడు 7 వ తరగతి, పెద్ద కొడుకు పుట్టుకతో మతిస్థిమితం సరిగా లేక అతని ఆరోగ్యం గురించి దిగులు చెందుతూ అప్పులు ఎక్కువై మరియు కౌలుకు మూడు ఎకరాల పొలం చేసుకునగా గడిచిన మూడు సంవత్సరాల నుంచి వర్షాలు ఎక్కువై పంటలు సరిగా పండక సుమారు నాలుగు లక్షలు అప్పు చేసి అప్పు తీర్చలేక చనిపోవడం జరిగిందని కూతురు మాధవి వయస్సు 23 సంవత్సరాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ముచ్చుమర్రి ఎస్సై నాగార్జున వివరించారు.

## దేవుడు గొప్పవాడు .. నాకు ఒక ఛాన్స్ ఇచ్చాడు: పూజ హెగ్డే



ఇప్పుడు ఏ ఇండస్ట్రీకి వెళ్లినా అక్కడ పూజ హెగ్డే పేరే వినిపిస్తోంది .. ఆమె పట్ల అక్కడి ప్రేక్షకులలో క్రేజ్ కనిపిస్తోంది. అందంతో పాటు అదృష్టాన్ని కూడా ఆమె వెంటేసుకుని తిరుగుతోంది. అందం .. అభినయం .. అదృష్టంతో పాటు లౌక్యం కూడా ఉన్నవారిని ఆపడం కష్టం. ఇప్పుడు పూజ హెగ్డే విషయంలోనూ అదే జరుగుతోంది. తెలుగులో ఆమె ఏ సినిమా చేస్తే ఆ సినిమా హిట్టే అనే విషయం స్పష్టమైపోయింది. 'అరవింద సమేత' .. 'మహర్షి' .. 'గద్దలకొండ గణేశ్' .. ' అల వైకుంఠపురములో' .. 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్ లర్' సినిమాలే అందుకు నిదర్శనం.ఇలా వరుస హిట్లతో .. విజయాలతో పూజ హెగ్డే దూసుకుపోతోంది. వచ్చే ఏడాదిలో పాన్ ఇండియా హీరోయిన్ గా ఆమె మరింతగా తన దూకుడు చూపనుంది. తాజా ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ .. "నేను ఎప్పుడూ కూడా ఒక భాషకి చెందిన ఆర్టిస్ట్ గా మాత్రమే ఉండిపోకూడదని అనుకున్నాను. అనుకున్నట్టుగానే సౌత్ లోను .. నార్త్ లోను సినిమాలు చేస్తున్నాను. నేను అనుకున్నట్టుగానే నా ప్రయాణం కొనసాగుతోంది. దేవుడు చాలా గొప్పవాడు .. నా టాలెంట్ ను నేను ప్రూవ్ చేసుకోవడానికి ఒక అవకాశం ఇచ్చాడు. నన్ను ఎంతోగానో ప్రేమించే అభిమానులను ఇచ్చాడు.అందువల్లనే నన్ను నేను నిరూపించుకోవడానికి కష్టపడుతున్నాను. మరింత కష్టపడటానికి కూడా నేను సిద్ధంగానే ఉన్నాను. హార్డ్ వర్క్ చేసేవారినే విజయాలు వెతుక్కుంటూ వస్తాయనే విషయాన్ని నేను నమ్ముతుంటాను. అందువలన హార్డ్ వర్క్ చేస్తూ వెళతాను. ఒక యాక్టర్ కి ఎప్పటికప్పుడు ఒక ప్రాజెక్టు పూర్తి కాగానే మరో ప్రాజెక్టు ఏమిటి? అని ప్రశ్నించుకోవడం నా కెరియర్ బిగినింగ్ నుంచి చూస్తున్నాను. ఇంతవరకూ అయితే తరువాత సినిమా ఏంటి? అనే ప్రశ్న తలెత్తకుండానే నాకు అవకాశాలు వస్తున్నాయి. ఈ గ్రాఫ్ ను ఇలా కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నాను" అని చెప్పుకొచ్చింది.ప్రస్తుతం పూజ హెగ్డే ప్రభాస్ సరసన చేసిన 'రాధే శ్యామ్' ప్రపంచవ్యాప్తంగా జనవరి 14వ తేదీన విడుదలవుతుంది. ఆ తరువాత ఫిబ్రవరి 4వ తేదీన 'ఆచార్య' ప్రేక్షకుల ముందుకు వస్తుంది. తమిళంలో విజయ్ సరసన చేసిన 'బీస్ట్' కూడా వచ్చేఏడాదిలో వస్తున్న పెద్ద సినిమానే. హిందీలో 'సర్కస్' .. 'కభీ ఈద్ కభీ దివాళి' సినిమాలు ఆమె చేతిలో ఉన్నాయి.

## రాధేశ్యామ్ .. రోమియో -జూలియట్ స్వర్గవిహారం!

రోమియో - జూలియట్ .. దేవదాస్ - పార్వతి.. సలీమ్ -అనార్కలీ.. లైలా-మజ్ను .. ఇలా చెప్పుకుంటూ వెళితే చరిత్ర పాఠాల్లో ఎన్నో గొప్ప ప్రేమకథలు ఆవిష్కృతమవుతాయి. వాటన్నిటినీ తలదన్నేలా మరో గొప్ప ప్రేమకావ్యాన్ని ఆవిష్కరించబోతున్నారా? అన్నంత గొప్ప విజువల్ బ్రిలియన్సీని ప్రదర్శిస్తోంది రాధేశ్యామ్ టీమ్.ప్రభాస్-పూజా హెగ్డే జంటగా నటించిన రొమాంటిక్ డ్రామా 'రాధేశ్యామ్' 14 జనవరి 2022న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి




విడుదల కానుంది. ఇటీవలే ఈ సినిమా ఫస్ట్ కాపీని తన సన్నిహితులతో కలిసి ప్రభాస్ వీక్షించారని ఫైనల్ అవుట్ పుట్ పై ఆయన సంతోషం వ్యక్తం చేసినట్లు సమాచారం. రాధేశ్యామ్ ఒక అందమైన ప్రేమకథ.. ఎంతో ఆహ్లాదకరంగా ప్రేక్షకుల్ని రంజింపజేస్తుందన్న భరోసా కలిగిందట.ఈ సినిమా ప్రచారంలో స్పీడ్ పెంచింది టీమ్. తాజాగా 'ఆషికి ఆగయీ..' అంటూ హిందీ వెర్షన్ సాంగ్ ని చిత్రబృందం ఆవిష్కరించింది. పాట ఆద్యంతం ఎంతో రొమాంటిక్ గా ప్రేమపక్షుల విహారాన్ని విజువల్ గా అద్భుతంగా ఆవిష్కరించారు. ప్రభాస్ - పూజా హెగ్డే నడుమ రొమాన్స్ ఒక రేంజులో వర్కవుటైందనే చెప్పాలి. అలా ప్రియురాలిని హాస్పిటాలిటీ వాతావరణంలోనే కర్టెన్ బంచ్ తో చుట్టేసి పూజా నునుపైన బుగ్గపై రొమాంటిక్ కిస్ ఇచ్చాడంటేనే ప్రభాస్ జోరును అర్థం చేసుకోవచ్చు.యూరప్ లోని అందమైన లొకేషన్లలో ప్రేమకథను వర్ణరంజితంగా ఆవిష్కరించిన తీరు ఆసక్తికరం. ప్రతి ఫ్రేమ్ ఎంతో ప్లెజెంట్ గా అల్ట్రా రిచ్ గా కనిపిస్తోంది. జూలియట్ కోసం వేచి చూసే రోమియోలా ప్రభాస్ ఇస్మార్ట్ లుక్ ఆకట్టుకుంటోంది. డార్లింగ్ ఈ పాట ఆద్యంతం ఎంతో స్టైలిష్ గా గ్రీకువీరుడి లుక్ లో కనిపిస్తుండగా.. పూజా హెగ్డే అంతే అందంగా కనిపిస్తోంది. ధనిక- పేద ప్రేమకథ అని తొలినుంచి ప్రచారం సాగుతున్నా జంట ఎంతో హుందాగా కనిపిస్తోంది. ఆషికి హోగయా వెబ్ లో దూసుకెళుతోంది. జిల్ రాధాకృష్ణ దర్శక త్వంలో యువి క్రియేషన్స్ - గోపికృష్ణ మూవీస్ సంయుక్తంగా నిర్మిం చాయి. హిందీలో టీ-సి రీస్ సంస్థ విడుదల చేయ నుంది.ప్రభాస్ తదుపరి బ్యాక్ టు బ్యాక్ భారీ పాన్ ఇండియా చిత్రాల్లో నటిస ్తున్న సంగతి తెలిసి ందే. ప్రశాంత్ నీల్ తో సలార్ చిత్రీకరణ పూర్తవ ుతోంది. ఓంరౌత్ దర్శక త్వంలో ఆదిపురుష్ 3డి చిత్రీకరణ శరవేగంగా పూర్తవుతున్న సంగతి తెలిసిందే. నిర్మాణాన ంతర పనులు సాగ ుతున్నాయి. రాధేశ్యామ్ తో ఘనవిజయం అంద ుకుని తదుపరి భారీ పాన్ ఇండియా చిత్రాలతో తన స్థాయిని మరో లెవల్ కి తీసుకెళ్లేందుకు బలమైన ప్రణాళికల్ని ప్రభాస్ కలిగి ఉన్నాడు. నాగ్ అశ్విన్ తో భారీ సైన్స్ ఫిక్షన్ మూవీ చిత్రీకరణ ఇంత కుముం దు ప్రా రంభమైన సంగతి తెలిసిం దే. సాటి హీరోల తో పో లిస్తే అతడి స్పీడ్ హాట్ టాపిక్ గా మార ుతోం ది.

## న్యూ ఇయర్లో మెగా సందడి!

చిరంజీవి సినిమా ఒకటి సెట్స్ పై ఉందంటేనే మెగా అభిమానులు చేసే సందడి ఒక రేంజ్ లో ఉంటుంది. ఆయన నుంచి అదే ఏడాదిలో మరో సినిమా వస్తుందని తెలిస్తే ఇక వాళ్ల ఆనందానికి హద్దు ఉండదు. అలాంటిది చిరంజీవి ఎంతమాత్రం గ్యాప్ లేకుండా వరుస సినిమాలు ఒప్పుకుంటూ వెళుతుంటే మెగా అభిమానులు పెద్ద పండుగలన్నీ వరుసగా వస్తున్నంత ఆనందాన్ని పొందుతున్నారు. సాధారణంగా చిరంజీవి ఒక సినిమా పూర్తయ్యేవరకూ రెండో సినిమా జోలికి వెళ్లరు. అలాంటి చిరంజీవి ఈ సారి వరుస సినిమాలను లైన్లో పెట్టేశారు.కరోనా సెకండ్ వేవ్ తరువాత ఆయన చాలా చురుకుగా వ్యవహరించారు. సమయాన్ని ఎంతమాత్రం వృథా చేయకుండా ఈ వయసులో ఆయన అన్నేసి ప్రాజెక్టులను సెట్ చేసుకోవడం యంగ్ హీరోలను సైతం



ఆశ్చర్యపరుస్తోంది. ఇక సినిమాలను వరుసగా ఒప్పేసుకుంటూ వెళ్లడమే కాదు ఆ ప్రాజెక్టులను ఎప్పుడు పట్టాలెక్కించాలి? ఎప్పుడు థియేటర్లకు తీసుకురావాలి? అనే విషయంలోను ఆయన పూర్తి క్లారిటీతో ఉన్నారు. కొరటాల దర్శకత్వంలో ఆయన చేసిన 'ఆచార్య' సినిమాను ఫిబ్రవరి 4వ తేదీన విడుదల చేయనున్నారు. సంక్రాంతి తరువాత వస్తున్న పెద్ద పండుగలా అభిమానులు ఈ సినిమాను గురించి చెప్పుకుంటున్నారు.ఇక ప్రస్తుతం చిరంజీవి .. మోహన్ రాజా దర్శకత్వంలో 'గాడ్ ఫాదర్' సినిమా చేస్తున్నారు. సెట్స్ పైకి వెళ్లడానికి ముందే ఈ సినిమాకి సంబంధించిన ప్లానింగ్ పకడ్బందీగా జరిగిపోయింది. అందువలన చకచకా షూటింగును కానిచ్చేస్తున్నారు. జనవరిలో ఈ సినిమా షూటింగును పూర్తి చేయనున్నారు. నయనతార కీలకమైన పాత్రను పోషిస్తున్న ఈ సినిమాను వేసవిలో విడుదల చేయనున్నారు. ఇక ఆ తరువాత లైన్లోకి బాబి ప్రాజెక్టు రానుంది. ఈ సినిమా రెగ్యులర్ షూటింగు ఈ నెలలో మొదలవుతుంది. ఈ సినిమాకి సంబంధించిన ఒక మేజర్ షెడ్యూల్ ను ఈ నెలలో పూర్తి చేయనున్నారు.బాబీతో చేస్తున్న సినిమాను దసరా బరిలోకి దింపాలనే ఆలోచనలో చిరంజీవి ఉన్నారు. అక్టోబర్లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తుందన్న మాట. అంటే ఫిబ్రవరిలో 'ఆచార్య' .. ఏప్రిల్ - మే నెలలలో 'గాడ్ ఫాదర్' .. అక్టోబర్లో బాబి సినిమా విడుదలవుతాయి. వచ్చే ఏడాదిలో మెగాస్టార్ నుంచి ఈ మూడు భారీ సినిమాలు రానున్నాయి. ఇక మిగిలినదల్లా 'భోళా శంకర్' సినిమా. మెహర్ రమేశ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ఆల్రెడీ మొదలైపోయింది. ఈ సినిమాను 2023 సంక్రాంతికి విడుదల చేయాలనే ఆలోచనలో ఉన్నారు. కరోనా మరోసారి పంజా విసరకపోతే ఈ సినిమాలన్నీ కూడా ముందుగా అనుకున్న ప్రకారం థియేటర్లలో దిగిపోవడం ఖాయం! బాక్సాఫీస్ ను దడదడలాడించడం ఖాయం!!

## ఒమిక్రాన్ ఎఫెక్ట్.. టీమిండియా పర్యటన వాయిదా!




ప్రపంచవ్యాప్తంగా గుబులు పుట్టిస్తున్న ఒమిక్రాన్ వేరియంట్ నేపథ్యంలో టీమిండియా దక్షిణాఫ్రికా టూర్ను వారం పాటు వాయిదా వేసుకున్నట్లు సమాచారం. దీనిపై బీసీసీఐ మాత్రం ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఒమిక్రాన్కు వేరియంట్ తొలి కేసు వెలుగు చూసింది దక్షిణాఫ్రికాలో అన్న సంగతి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇప్పటికే టీమిండియా-ఏ జట్టు దక్షిణాఫ్రికా పర్యటనలో ఉంది. కాన్పూర్ టెస్టు ముగిసిన తర్వాత టీమిండియా జట్టు ఎంపికకు సంబంధించి సెలెక్షన్ సమావేశం జరగాల్సి ఉన్నప్పటికి వాయిదా పడింది.అయితే న్యూజిలాండ్తో జరుగుతున్న రెండు మ్యాచ్ల టెస్ట్ సిరీస్కు విశ్రాంతి తీసుకున్న ఆటగాళ్లు దక్షిణాఫ్రికాకు వెళ్లే ముందు 8 రోజుల క్వారంటైన్లో ఉండాలంటూ వార్తలు వచ్చాయి. కానీ ఇప్పటి వరకు ఆటగాళ్లతో ఎలాంటి కమ్యూనికేషన్ జరగలేదని తెలుస్తుంది. దక్షిణాఫ్రికా పర్యటనపై బీసీసీఐ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ మంగళవారం స్పందించారు."బోర్డు ప్రస్తుతం దక్షిణాఫ్రికాలో పరిస్థితిని పర్యవేక్షిస్తున్నందని.. పర్యటన షెడ్యూల్లోనే ఉంది. నిర్ణయించుకోవడానికి మాకు ఇంకా సమయం ఉంది. డిసెంబర్ 17 నుంచి తొలి టెస్టు జరగనుంది. దాని గురించి ఆలోచిస్తాం. ఆటగాళ్ల భద్రత, ఆరోగ్యం ఎల్లప్పుడూ బీసీసీఐ మొదటి ప్రాధాన్యత. రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందో చూడాలి" అని గంగూలీ పేర్కొన్నాడు. భారత్ దక్షిణాఫ్రికాతో మూడు టెస్ట్?లు, మూడు వన్డేలు, నాలుగు టీ20లు ఆడనుంది. అయితే కొన్ని మ్యాచ్?లు కుదించే అవకాశముందని తేలింది.

## అతడు టీమిండియా ఓపెనర్గా రావాలి...

ముంబై వేదికగా న్యూజిలాండ్తో జరిగే రెండో టెస్టుకు టీమిండియా వికెట్ కీపర్ వృద్ధిమాన్ సాహా గాయం కారణంగా దూరమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఈ క్రమంలో ఆంధ్రా యువ ఆటగాడు శ్రీకర్ భరత్ టెస్ట్ క్రికెట్లో అరంగేట్రం చేసే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో భారత మాజీ చీఫ్ సెలెక్టర్ ఎంస్కే ప్రసాద్.. భరత్ను ఉద్దేశించి ఆసక్తికర వాఖ్యలు చేశాడు.టెస్ట్ క్రికెట్లో భారత జట్టుకు ఓపెనర్గా రాణించే సత్తా భరత్కు ఉందని అతడు అభిప్రాయపడ్డాడు. దేశీవాళీ క్రికెట్లో ఓపెనర్గా ఆంధ్రా తరుపున భరత్ అద్భుతంగా రాణించాడని అతడు తెలిపాడు. ఫస్ట్-క్లాస్ క్రికెట్లో భరత్ 123 మ్యాచ్లు ఆడితే అందులో 77 ఇన్నింగ్స్లో ఓపెనర్గా బ్యాటింగ్ చేశాడు. అంతేకాకుండా ఓపెనర్గా భరత్ ట్రిపుల్ సెంచరీ కూడా సాధించాడు."అతనికి ఓపెనింగ్ కొత్త విషయం కాదు. నిజానికి అతను ఒక స్పెషలిస్ట్ ఓపెనర్. ఓపెనర్గా ఆంధ్రా తరపున ట్రిపుల్ సెంచరీ సాధించాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**